హైదరాబాదు ఎడిషన్

HYDERABAD EDITION

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక దినపత్రిక చందా రేట్లు
విడిపత్రిక - 0-25 పైసలు

	వీకెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరమునకు —	రు 88—00	95—20
ఆరుమాసములకు—	రు. 44—00	47—60
3 మాసములకు—	రు. 22—50	24—30
1 మాసమునకు—	రు. 7—50	—

హైదరాబాదు
సోమవారం
7—4—1975

THE ANDHRA PATRIKA
Regd. H/ HD-231

సంపుటం 62
సంచిక . 7
పుటలు : 6
వెల 25 పైసలు

కిసాన్ స్పెషల్ ట్రెయిన్

స్లీపింగ్ కోచిలో తేది 23—4—75 న రాజమండ్రి నుండి 65 రోజులు. నేపాల్, గంగోత్రి, కేదార్, బదరీ, కాశ్మీర్, పహల్గాం, ద్వారకంతో పారిశ్రామిక, వ్యవసాయ విహార యాత్ర చూపబడును. భోజనం,కాపీతో రు. 725 లు మాత్రమే. కొద్ది టిక్కెట్లు మాత్రమే కలవు. త్వరపడండి.

వివరములకు :— పి. వి. సుబ్బరాజు,
పోడూరు, వె. గో. జిల్లా.

సహకారరంగం ద్వారా వాడకపు వస్తువుల పంపిణీకి కేంద్రపథకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 : సహకారసంఘాలు ప్రభుత్వం పంపిణీ వ్యవస్థలో కీలకమైన పాత్ర నిర్వహించడానికి వీలుగా వస్తువుల సరఫరా కేంద్ర శాఖ ఒక నమూనా పథకం రూపొందించింది. వాడకపు వస్తువులు ఈ సహకార రంగం ద్వారా బాగా పంపిణీ చేయించడం దీనిలక్ష్యం.

ఈ పథకం క్రింద సంఘటిత రంగం తన ఉత్పత్తులలో అనగా శిశువులఆహారం అగ్గిపెట్టెలు రేజర్‌బేడ్సు, వనస్పతి, బ్యాటరీ సెల్స్‌లో 20 శాతం సహకార వ్యవస్థ ద్వారా పంపిణీ చేయాలని చూస్తుంది ఈ కేంద్ర శాఖ ఆరునెలల క్రితం ఏర్పరచింది.

ఇదే కాలంలో వాడకపు వస్తూత్పత్తి బాగా పెంచడానికి కొన్ని ప్రతిపాదనలను ఈ శాఖ రూపొందిస్తున్నది. ఖర్చులు తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నది. ఇందుకుగాను రైల్వేరవాణా చార్జీలు, ఉపకరణాలు, స్టాక్‌కాక్ విషయంలో సమాంతరంగా పుండేట్టు చూడాలని రైల్వేశాఖను కోరడం జరుగుతుంది. మరొక చర్య ప్రభుత్వ సంస్థలు సహకార సంఘాలు సాగించే అవసరవస్తువుల సేకరణ నవంబరులో పరవరి నిరోధం నడలింపు జరగాలని సూచించడం.

ఇదిగాక 1956 తూకాలు— కొలతలు చట్టం స్థానంలో మరో సమగ్రశాసనం పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి కూడా ఈ శాఖ సంకల్పించింది.

సహకార సంఘాల ద్వారా పంపిణీ చేయుచుదలిచే వస్తువులు స్థూలంగా ఇవి: అహార ధాన్యాలు, చక్కెర, వనస్పతి, వంటనూనెలు, కంట్రోలు వస్త్రం, సాఫ్ట్‌కోక్, కిరసిన్, సిమెంటు, కాగితం, అవసరమైన మందులు టైర్లు—ట్యూబులు, అగ్గిపెట్టెలు, శిశు ఆహారం, సోడాయాష్, సబ్బులు మొదలయినవి.

కాకినాడ రేవునుండి 31 వేల టన్నుల పొగాకు ఎగుమతి

కాకినాడ, ఏప్రిల్ 6: మన దేశం ఎగుమతి భాగపు పొగాకులో సగం, అనగా 31 వేలటన్నులు గత ఏడాది కాకినాడ రేవునుండి ఎగుమతి చేయడం జరిగింది.

విశ్వ యిక్కడ వాణిజ్య నౌకాదినోత్సవ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ రాష్ట్ర రేవు అధికారి కెప్టన్ ఎం. సత్యానందం పై విషయాన్ని వెల్లడించారు.

కాకినాడ రేవు నుండి గత ఏడాది రు. 45 కోట్ల విలువచేసే సరుకులను ఎగుమతి చేయడం, దిగుమతిపథం జరిగిందని ఆయన అన్నారు. ముమ్మందు కాకినాడ రేవునుండి పొగాకు ఎగుమతి పెరుగుతుందనే ఆశాభావాన్ని వెల్లడించారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. రంగాచారి మాట్లాడుతూ రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు.

పునాదుల్లో దొరికిన మహావీర విగ్రహం

వరంగల్లు, ఏప్రిల్ 4: అక్కడ గతవారం ఒక ఇంటికి పునాదులు త్రవ్వుతుండగా వల్లనిరాతిపై చెక్కబడిన మహావీరుని విగ్రహం బయట పడింది. ఈ విగ్రహాన్ని జైన వ్యాపారస్తులు లాకరు ఇంటికి తీసుకు వెళ్లగా, ఈ విషయం తెల్సిన తహసీల్దారు ఇంటికి అక్కడకు వెళ్లి, విగ్రహాన్ని స్వాధీనం చేసుకొన్నారు. తర్వాత కలెక్టరు కార్యాలయంలో ప్రదర్శనకు పెట్టారు. విగ్రహం పొడవు దాదాపు 3 అడుగులు.

(స్వ. వి.)

అదృష్టవంతుడు

మదురాసు, ఏప్రిల్ 6 : తిరువాన్మియూరులోని స్టేట్‌బ్యాంకు అఫ్ ఇండియా బ్రాంచిని ముసుగుమనుషులు నిన్న దోపిడీ చేసినప్పుడు. అదృష్టవశాత్తు వారి బారి నుండి తప్పించుకున్న బ్యాంకు వినియోగదారుని గురించి ఇప్పుడు తెలియవచ్చింది.

ఈదోపిడి జరిగిన నిన్నటిరోజు శనివారం కావడం మూలాన మధ్యాహ్నం బ్యాంకు మూసేయబోతుండగా అతడు రు. 5 వేల బ్యాంకునుండి తీసుకున్నాడు. అత డిక బయటికి వెళ్లబోతుంగా, అతడు కూడా బ్యాంకు సిబ్బందిలో ఒకడనుకుని దోచుకోడానికివచ్చిన ముసుగు మనుషులు సిబ్బందితోపాటు అతణ్ణి కూడా మరుగుదొడ్డిలో బంధించి తమపని పూర్తి చేసుకొని వెళ్లిపోయారు. అదే అతనికి అదృష్టంగా మారింది. అతనిడబ్బు భద్రంగా అతనిదగ్గరే ఉంది.

బీహార్ బంద్

పాట్నా, ఏప్రిల్ 6: 12 గంటల 'బీహార్ బంద్' సందర్భంగా నేడు ఉలమల్‌గోలా స్టేషన్‌లో జనతా ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేశారు. సిగ్నల్‌ను చెడగొట్టడంలో రైలు 20 నిముషాల సేపు స్టేషన్‌లో ఆగిపోయింది.

కలకత్తాలో జె. పి. పై జరిగిన దాడికి నిరసనగా ఈ బంద్ జరిగింది. ప్రభుత్వ బస్సులు, టాక్సీలు పాట్నాలో నడవలేదు.

కువైట్‌లో కాంగ్రెసు అధ్యక్షునికి స్వాగతం

కువైట్, ఏప్రిల్ 6 : భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బరూవాకు ఇక్కడ విమానాశ్రయంలో కువైట్ విద్యామంత్రి శ్రీ జాసిమ్ స్వాగతం చెప్పారు.

శ్రీ బరూవా యిక్కడ రెండురోజులు వుంటారు. ఉభయదేశాలమధ్య సంబంధాలు గురించి కువైట్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఖలీద్‌తో సంప్రతింపులు జరుపుతారు.



బీహార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా డాక్టర్ మిశ్రా ఏకగ్రీవ ఎన్నిక

పాట్నా, ఏప్రిల్ 6: బీహార్ కాంగ్రెసు శాసన సభాపక్షం నాయకుడుగా డా. జగన్నాథ మిశ్రా నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ గత నెలాఖరు జరిగిన రాజీనామా యిస్తానడం, అందుకు దరిమిలా కాంగ్రెసు అధిష్ఠానవర్గం అంగీకరించడంతో నాయకుని ఎన్నిక అవసరమైంది.

బీహార్ కాంగ్రెసు శాసన సభాపక్ష సమావేశం బి. పి. సి. సి. కేంద్ర కార్యాలయంలో శ్రీ అబ్దుల్ గఫూర్ అధ్యక్షతన జరిగింది.

డా. మిశ్రా పేరును శ్రీ గఫూర్ ప్రతిపాదించగా. రెవెన్యూమంత్రి శ్రీ కేదార్ పాండే బలపరచారు.

శ్రీ కేదారపాండే రెండు రోజుల క్రితమే నాయకత్వానికి పోటీనుండి విరమించుకున్నారు.

నేడు జరిగిన పార్టీ సమావేశానికి ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి. నరసింహారావు పరిశీలకులుగా హాజరయ్యారు.

శ్రీ గఫూర్ డా. మిశ్రా పేరును ప్రతిపాదిస్తూ, తమ స్థానే శ్రీ మిశ్రా ఏకగ్రీవంగా ఎన్నికవుతున్నందుకు చాలా సంతోషంగా వుండన్నారు.

ఎన్నిక అనంతరం డా. మిశ్రా పార్టీ సభ్యులకు కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.

శక్తివంచన లేకుండా తమకు అప్పగించబడిన బాధ్యతను నిర్వహిస్తానని ఆయన పలికి యిచ్చారు.

ఆ తరువాత శ్రీ గఫూర్, డా. మిశ్రా స్థానాలు మారారు.

తైవాన్ ప్రజకు కమ్యూనిస్ట్ చైనా పిలుపు

హాంగ్‌కాంగ్ ఏప్రిల్ 7:జాతీయ చైనా రిపబ్లిక్ అధ్యక్షుడు జనరల్ చియాంగ్‌కై షేక్ మరణ వార్తను ప్రకటిస్తూ కమ్యూనిస్టు చైనా తైవాన్ ప్రజలను చైనా ప్రధాని భూభాగంలో విలీనం కావలసిందిగా పిలుపు నిచ్చింది.

జనరల్ చియాంగ్ చైనా విప్లవాన్ని దగా చేశారని చైనా విప్లవ ప్రజల రుధిరంతో ఆయన చేతులు మరకలు కట్టాయని నవ చైనా వార్తా సంస్థ ప్రకటించింది. 1927లో నర్యత్ సేన్ నాయకత్వాన చైనాలో జరిగిన ప్రజాస్వామ్య విప్లవాన్ని జనరల్ చియాంగ్ మోసం చేశారనీ ఆనాటినుండి ఆయన కమ్యూనిస్టుపార్టీని చైనా ప్రజలూ నిరోధించటంలోనే తమ జీవితాని కొనసాగించారనీ ఈ వార్తా సంస్థ పేర్కొన్నది. జనరల్ చియాంగ్ తైవాన్‌కు పారిపోయిన తర్వాత అమెరికా సామ్రాజ్యవాదుల నీడలో తమ మృత్యుదినాని పొడిగించుకున్నారని ప్రజలకు ప్రతిధ్వంనిగా బీజింగ్‌కూడా నిశితంగనీ కూడా ఈ వార్తా సంస్థ పేర్కొనింది.

జనరల్ చియాంగ్ ప్రతిని ప్రభావాన్ని తైవాన్ ప్రజలు తీవ్రంగా ప్రతిఘటించారనీ ఆయన హయాం అంతా ఆంతరంగికంగా పరస్పర విరుద్ధ విషయాలతో నిండి వుండనీ ఈ వార్తా సంస్థ పేర్కొన్నది.

ప్రధాన మంత్రితో ముఖ్యమంత్రి సమావేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 7: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న యిక్కడ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు.

తరువాత ఆయన ఉపరాష్ట్రపతి శ్రీ బి.డి. జత్తిని చూచారు.

మలక్‌పేటలో కొత్త విపణి: జాంబాగ్ పండ్లమార్కెట్ తరలింపు

హైదరాబాదు ఏప్రిల్ 7: మలక్‌పేటలోని మహబూబ్ మాన్షన్‌వద్ద త్వరలోనే ఒక సూపర్‌మార్కెట్ నిర్మించనున్నట్లు వ్యవసాయ మార్కెట్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. చంద్రారెడ్డి నిన్న ఇక్కడ వెల్లడించారు. మొదట్లోమొదట జాంబాగ్ పండ్లమార్కెట్టును ఈ కొత్త మార్కెట్‌లోకి మార్చడం జరుగుతుందని ఆయన చెప్పారు. తరువాత కూరగాయల మార్కెట్టు నిర్మాణం జరుగుతుందని దీనివల్ల త్వరలో హైదరాబాదు తాలూకా రైతులకు ప్రయోజనంచేకూరగలదని ఆయన అన్నారు.

ఈ మార్కెట్‌కోసం గృహనిర్మాణమండలి 15 ఎకరాల స్థలాన్ని ఇవ్వడానికి అంగీకరించిన దని కూడా ఆయన తెలిపారు. బహదూర్ పురాలో మరో రెండు కూరగాయల మార్కెట్టు నిర్మించనున్నట్లు కూడా ఆయన తెలిపారు ప్రస్తుతం మిరాలంమండి సుజాయ్‌మండి మోండా ప్రాంతాల్లోవున్న కూరగాయల మార్కెట్లు సరిపోవన్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 6: వరల్డ్ కప్ విజేతం XI రెస్ట్ ఆఫ్ ఇండియా XI మధ్య ఏప్రిల్ 24 ఇక్కడి లాల్ బహదూర్ స్టేడియంలో ఎగ్జిబిషన్ మాచ్ ఏర్పాటు చేయనుండింది. దీని ద్వారా లభ్యమయే నిధులు నోకీ విజేతల కుటుంబాలకు ఆంధ్రజేయబడగలవు.

దేశమంతటికీ వరద నిరోధక సంఘం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 దేశంలో వరదల నిరోధానికి ఇంతవరకు జరిగిన పనిని సమీక్షించి, ఇకమీద అందుకు తీసుకోదగు చర్యలు సూచించేందుకుగాను దేశస్థాయిలో ఒక సంఘాన్ని నియమించాలన్న సూచన విశాలంగా వప్పుడు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి.

వ్యవసాయ నీటిపారుదల వార్షిక నివేదికను బట్టి 1974లో దేశం వరదలవల్ల రు. 569 కోట్లు నష్టపోయినట్లు అంచనా వేయడం జరిగింది. 1973లో కూడా ఇది ఇంచుమించు సరానే ఉంది. వరదలవల్ల అత్యధిక నష్టం 1971లో జరిగింది. అప్పుడు అది రు. 631 కోట్లని అంచనా వేయబడింది.

1953—74 మధ్య కాలంలో వరదలవల్ల సగటున ఏటా రు. 168 కోట్లు, అస్తినష్టం జరిగినట్లు లెక్కలు తెలుపుతున్నాయి.

1974 లో వచ్చిన వరదలు అస్సాం, బిహార్, కేరళ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు విపరీతనష్టం కలిగించాయి. ప్రజాప్రతినిధులతోయిలో వరద నిరోధం బాధ్యతను స్వయంగా చేపట్టాలని కేంద్రప్రభుత్వం ఆలోచిస్తోంది. అందుకు ఒక స్వతంత్ర సంఘం ఏర్పాటుకు బిల్లు ఒకటి సిద్ధం చేయబడింది కూడాను.

1954 లో వరదనిరోధక చర్యలు ప్రారంభించినప్పటినుండి ఇప్పటివరకు రు. 394 కోట్లు ఖర్చు చేయడమైంది. ఇందులో వరదదెబ్బకు గురయ్యే ప్రాంతంలో 79 లక్షల హెక్టార్ల ప్రాంతానికి చేలు చేకూరింది. ఇది వరదలకు గురయ్యే మొత్తం ప్రాంతంలో 39 శాతం. ఇందుకు 1974—75 లో రు. 47 కోట్లు ఖర్చు చేశారు. 1975—76 లో ఇందుకోసం రు. 48 కోట్లు ఖర్చు చేయాలని అనుకుంటున్నారు.

1951 నుంచి 1974 వరకు రు. 2951 కోట్లు వెచ్చించి 21.1 మిలియన్ హెక్టార్లకు అదనపు నీటిపారుదల సౌకర్యం కల్పించడం జరిగింది. దేశంలో సాగుకు లాయకీ అయిన మొత్తం విస్తీర్ణంలో 70 శాతం భూమిలో వ్యవసాయానికి వర్షమీద ఆధారపడవలసి ఉంటోంది. కనుక దేశంలో కరువు, దుర్భిక్షంవంటి వాటిని తట్టుకోడానికి తగినంత నీటిపారుదల సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దేశంలో మొత్తంమీద 107 మిలియన్ హెక్టార్లకు నీటిపారుదల సౌకర్యం కలిగించగల అవకాశాలుండగా, అందులో భూ ఉపరితల జలాధారాలద్వారా మిలియన్ హెక్టార్లకు ఈ సౌకర్యం కల్పించవచ్చు. ఇందులో 44.6 మిలియన్ హెక్టార్లకు ఈ సౌకర్యం కలిగించబడగా దానిని 42. 6 మిలియన్ హెక్టార్లు వినియోగించుకో గలుగుతున్నాయి. అయిదవప్రణాళిక ముసాయిదాలో అదనంగా 6. 2 మిలియన్ హెక్టార్లకు నీటి పారుదల సౌకర్యం కలింపేందుకు రు. 2401 కోట్లు కేటాయించగా ప్రాజెక్టుల ఖర్చులు పెరిగినందున దీనిని రు. 3750 కోట్లకు పెంచాల్సి వచ్చిందని ఈనివేదిక వివరించింది.

జె. పి. ఉద్యమాన్ని వ్యతిరేకించేందుకు సభ

హైదరాబాదు, ఏప్రిల్ 6: జయప్రకాశ్ నారాయణ ఉద్యమాన్ని వ్యతిరేకించడానికి గాను ఒక సభను జరుపడానికి నే రిక్షా కార్మికులు కార్యకర్తలు సమాచారాన్ని పంపుతున్నారు. ఈసభ తమిళంలో నేలరువాతిపరుగుతుంది.

తెలుగు సభల సందర్భంగా చలన చిత్ర వారోత్సవాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 6: ప్రపంచ తెలుగు మహాసభం సందర్భంగా రాజధానిలో ఏప్రిల్ 11 వ తేదీనుంచి వారం రోజులపాటు తెలుగు చలన చిత్రోత్సవం జరుగుతుంది.

ఈ వారం రోజులో స్కైలైన్, లిబర్టీ థియేటర్లలో 48 పిరాణిక, చారిత్రక, జానపద, సాంఘిక చిత్రాలను ప్రదర్శిస్తారు.

తెలుగు మహాసభం చలన చిత్రోత్సవ సంఘాధ్యక్షుడు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి (ఎక్సైజుశాఖామంత్రి) నేటి ఉదయం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఈ వారం రోజులలో చలని చిత్రాల ప్రదర్శనయే గాక తారం సాంస్కృతికి ప్రదర్శన, నేటి తారలచే నాటి తారల సన్మానం మొదలగు కార్యక్రమాలు కూడా నిర్వహింపబడుతున్నాయన్నారు.

చిత్ర ప్రదర్శనంకు ఆహ్వాన పత్రాలపై హాజరు కావలసి వుంటుందన్నారు.

ఏప్రిల్ 11 వ తేదీ ఉదయం 9—30 గం. లకు స్కైలైన్ థియేటర్‌లో చలనచిత్ర వారోత్సవానికి ప్రముఖ దర్శక నిర్మాత శ్రీ బి. యన్. రెడ్డి ప్రారంభోత్సవం జరుగుతారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహిస్తారు. ఏప్రిల్ 13 వ తేదీన లాల్‌బహదూర్ స్టేడియంలో మహాసభం ప్రతినిధుల వినోదం కోసం తారల సాంస్కృతిక ప్రదర్శన జరుగుతుంది. ఈ ప్రదర్శనకు మహారాష్ట్ర గవర్నరు ప్రారంభోత్సవం చేస్తారు. కేంద్ర సమాచార మంత్రి శ్రీ ఎ. కె. గుజ్రాల్ అధ్యక్షత వహిస్తారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనలో మద్రాసు తెలుగు సినీ కళాకారుల సంఘంవేర "ఆగండి ఆలోచించండి", శ్రీమతి భానుమతి రామకృష్ణ, దర్శకత్వంలో "అత్తగారు పనివాళ్లు" వారు కాలు, సినీనటి కుమారి మంజుల నృత్యం, యస్. రాజేశ్వరరావు, యం. యస్. రామారావు పాటలు, శ్రీ కోన ప్రభాకరరావు యం. యల్. ఏ. "భక్త రామదాసు" ఏకాంకిక, శ్రీ వేణుమాధవ్ మిమిక్రీ వుంటాయి.

ఆదేరోజున చలన చిత్రోత్సవ సంఘం తరపున చలన చిత్ర ప్రముఖులు పి. పెచ్. నారాయణరావు, కమలాకర కామేశ్వరరావు, వంగర వెంకట సుబ్బయ్య, ముదిగొండ లింగమూర్తి, క్రిమినులు శాంతకుమారి, కృష్ణవేణి, మాలతి, పుష్పవల్లి, సుప్రేంద్రమ', లక్ష్మి రాజ్యం ప్రభృతులకు సన్మానం కూడా జరుపబడుతుంది. ఏప్రిల్ 17 వ తేదీన సాయంత్రం 6 గం. లకు స్కైలైన్ థియేటరులో ఆర్థికమంత్రి శ్రీ పీదరల రంగారెడ్డి అధ్యక్షతన జరగనున్న చిత్రోత్సవం ముగింపుసభ నిర్వహిస్తారు.

తెలుగు మహాసభం ప్రధాన నిర్వాహక సభ్యుడు పక్కార ఏప్రిల్ 13 వ తేదీన శ్రీయుతులు బి. నాగిరెడ్డి (నిర్మాత), బి. యన్. రెడ్డి, పి. పుల్లయ్య, యల్. వి. ప్రసాద్, ఆదూరి సుబ్బారావ్ (దర్శకులు) నటీనటులు అక్కినేని నాగేశ్వరరావు, యన్. టి. రామారావు, కేలంగి, కాంతారావు, భానుమతి, అంజలీదేవి, సావిత్రి, పి. సుశీల గారలకు సన్మానం జరుగుతోందని కూడా శ్రీ పురుషోత్తమరెడ్డి చెప్పారు.

మెట్‌పల్లి సమితి విరాళం

కరీంనగర్, ఏప్రిల్ 6: హైదరాబాదులో జరుగనున్న ప్రపంచ తెలుగు మహాసభలకు మెట్‌పల్లి సమితివారు పదివేల రూపాయల విరాళం యిచ్చారు.

సమితి లక్ష్యక్షుడు శ్రీ వి. వెంకటేశ్వరరావు ఈ విరాళాన్ని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావుకు నిన్న ఉదయం హైదరాబాదు సమర్పించారు.

ఈ విరాళ సేకరణం సమితిప్రాంతంలోని సర్పంచ్‌లు, హెడ్‌మాస్టర్లు, సమితి సిబ్బంది, పలువురు సంస్థలవారు మరుకుగా పాల్గొన్నారు.

సిహనౌక్ దళాలకు నాంపెన్ అప్పగింత! తాత్కాలిక అధ్యక్షుని చర్చలు

నాంపెన్, ఏప్రిల్ 7: కంబోడియా తాత్కాలిక అధ్యక్షుడు సీహనౌక్ నాంపెన్ నగరాన్ని ఖెమెర్ దళాలకు (సిహనౌక్ వేరులు) జేషరిలుగా అప్పగించే అవకాశాలపై మిగిలిన నగర నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు విశ్వసనీయవైన రాజకీయ వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ వర్గాలు ఇంటికు సంబంధించిన మరే వివరాలూ ఇవ్వలేక పోయాయి.

ప్రభుత్వ సిబ్బంది సమస్యల పరిష్కారం: ప్రధాని ఆదేశం

న్యూఢిల్లీ ఏప్రిల్ 6: ప్రభుత్వోద్యోగుల యోగక్షేమాల గురించి ప్రభుత్వ శాఖలు పట్టించుకున్నప్పుడే వారు సక్రమంగా పని చేస్తారని అందువల్ల వారికి రావలసిన ప్రమోషన్లు, శాంక్షిమెంట్లు, బకాయిలు మొదలైన విషయాలను వెంటనే పరిష్కరించవలసి వున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమ మంత్రి మండలి సహచరులకు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సిబ్బంది కూడా ఉదాసీన వైఖరి అవలంబించడమో క్రమ శిక్షణను అతిక్రమించడమో జరగకుండా చూడాలని కూడా ఆమె చెప్పారు. ఉద్యోగులకు హక్కులేగాక బాధ్యతలు కూడా వున్నాయని ఆమె గుర్తు చేశారు.

ప్రభుత్వ శాఖలు పని చేసే తీరులో అధికారులు నిర్వహించవలసిన బాధ్యతల గురించి శ్రీమతి గాంధి ఈ సందేశంలో ప్రత్యేకంగా పేర్కొన్నారు. అధికారుల సమర్థతను వారు చేస్తున్న పనినిబట్టి దిగువస్థాయి అధికారులకు వారు ఇచ్చుటే నేరలు వారిపై ఈ అధికారులు చేస్తున్న అజమాయిషీలనుబట్టి నిర్ణయించాలని ఆమె ఆదేశించారు. కేవలం పైర్లను చూసి లోపేయడంగాక నిర్ణయాలు తీసుకోవడమే చాలా ముఖ్యమైన పని అని ఆమె చెప్పారు. నిజాయితీ పనిచేసే అధికారులను లోపాలు చెలిసేవాళ్ళనించి కాపాడవలసివున్నదని కూడా ఆమె సలహా ఇచ్చారు.

ప్రజలకు ప్రభుత్వం అందజేసే సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఆమె ఈ సందేశంలో ప్రభుత్వ శాఖలను ఆదేశించారు.

రిబేటుస్థానే కొత్త పథకం : ఉగాదినాడు వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 6: చేనేతవస్త్రాలపై రిబేటు ఇచ్చే పద్ధతి స్థానే ఒక కొత్త పథకాన్ని ఏప్రిల్ 12 ఉగాదిరోజున ప్రభుత్వం ప్రకటించనున్నది.

భూస్వాములమిగులుభూమి కైవసానికి సి.పి.ఐ. ఉద్యమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: పరిశిష్టాల్లోనూ ఒక్కో భూస్వాములను ఎన్నిక చేసి వారివద్దగల మిగులుభూమిని జూన్ 25 లోపున స్వాధీనం చేసుకోవలసిందని అధికారులను డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆందోళన చేయగలదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు వెల్లడించారు.

'అధికారులు అవిధంగా చేయకపోతే మేమే వెళ్ళి భూమి గరిష్ట పరిమితిచట్టాలను అమలు చేస్తాం' అని ఆయన అన్నారు.

తమ పార్టీ మితవాద ప్రతీపశక్తులకు వ్యతిరేకంగానూ, తీవ్ర సంస్కరణలు కోరుతూనూ వచ్చే నెల ప్రారంభించబోవున్న ఆందోళనలో భాగంగా ఈ కార్యక్రమానికి పూనుకోగలదని ఆయన అన్నారు. ప్రజల కనీస కోర్కెలు తీర్చాలని కోరుతూ 17 అంశాల కార్యక్రమం ఒకటి ఈ ఆందోళనకై రూపొందించ బడిందని ఆయన అన్నారు.

ఈ ఉద్యమం 1970 లో పార్టీ ప్రారంభించిన ఉద్యమానికి విభిన్నంగా ఉండాలని పార్టీ జాతీయ మండలి నిర్ణయించిందనీ, ఈసారి ప్రభుత్వ భూములను దురాక్రమణ నుండి వదిలించటం, బడా భూస్వాముల వద్ద గల మిగులు భూములను ప్రభుత్వ పరం చేయించటం ఉద్యమ లక్ష్యాలు కాగలవనీ శ్రీ రాజేశ్వరరావు వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతాల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, గ్రామసీమల్లో పార్టీని మరింత బలీయం చేయటానికి జాతీయ మండలి నిర్ణయించిందని ఆయన అన్నారు.

కాలు దార్లకు తగు రక్షణ, వ్యవసాయ కార్మికులకు న్యాయమైన కూలీ, రైతులకు పరపతి సౌకర్యాలు, వారిఉత్పత్తులకు న్యాయమైన ధరలు, గ్రామీణ ప్రాంతాలలో పరగ ధరల దుకాణాలు, హరిజనులపై అత్యాచారాలు చేసేవారికి తీవ్ర శిక్షలు తమఉద్యమం డిమాండ్లలో కొన్ని అని ఆయన వివరించారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ (ఆర్ అండ్ బి) డిపార్ట్‌మెంట్
టెండరు నోటీసు

టెండరు నోటీసు నెం 248/ఏ3/74 తేదీ 21-3-75

ఈ క్రింద వివరించిన ప్రకారము బిటుమన్ భారీగా నున్నయి చేయుటకై "సీల్డ్ బిటుమన్ స్టోరేజి టాంకులు" నున్నయి చేయుటకుగాను ఉద్యోగదారులనుండియు లేక అధికారము పొందిన డీలర్లనుండియు సీలువేసిన టెండర్లను సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్‌అండ్‌బి), కాకినాడ వారిచేత వారి ఆఫీసులందు తేదీ 2—5—75 నాడు సా. 3 గంటల వరకు అందుకొనబడి, అదే దినమున సా. 3–30 గంటలకు తెరువబడును.

వివరము	కావలసిన పాంట్ల సంఖ్య	టెండరుతో వెల్లించవలసిన ఇ.ఎం.డి	ఇ. ఎం. డి. అందుకొను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	నున్నయి కాలపరిమితి	నున్నయి స్థలము
బల్క్ బిటుమన్ సీల్డ్ స్టోరేజ్ టాంకు – 6 టన్నుల కపాసిటీ – ట్రాక్టర్ మౌంటెడ్ బిగింపబడి – మ్యానుయాలికి చక్రములు మరియు యితర ఉపకరణములు మరియు పిటింగులు తగ్గ రేటులతో.	4 నెంబర్లు	రు. 2100	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్‌అండ్‌బి) కాకినాడ	నున్నయి ఆర్డరు ఆయిన తేదీ నుండి 30దిన రోజులు	రాజమండ్రికి 2 నెంబర్లు, కాకినాడకు 2 నెంబర్లు

2. ఎక్సైజ్‌సుంకం క్రింద రు. 2100 లు డిపాజిట్ చేయవలెను. ఈ సొమ్మును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్ అండ్ బి)కాకినాడవారికి చెల్లించుటకు వీలు స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా మీదగాని (కాస్ట్ డి. డి. రూపములో పంపి, టెండరులో కూడా చెల్లించవలెను. ఇవేగ క్రింద చెక్కులు, బ్యాంకు గ్యారంటీలు లేక రోకడము అంగీకరింపబడదు.

3. టెండరు వారికి అభ్యర్థనలు అందుకొనబడు కడపటితేది 16 –4 –75.

4. ప్లాంటుయొక్క పూర్తి వివరములతో కూడిన టెండరు డాకుమెంట్లు పొందగోరువారు, వారిని సూపరింటెండింగు ఇంజనీరు(ఆర్‌అండ్‌బి)కాకినాడవారి మందు అభ్యర్థన ద్వారా మరియు టెండరు డాకుమెంట్లు ఖరీదు క్రింద ఆమ్మకపు విలువతోనవో చేరి పెట్టుటకుగా రు. 10 –45 వంతున చెల్లించి పొందవచ్చును.

5. టెండరు షెడ్యూల్లు ఖరీదును ఖజానాలో "882 పి. డబ్ల్యు. రెమిటెన్స్ 3 అదర్ రెమిటెన్సెస్" అనే హెడ్‌వద్ద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్ అండ్ బి)కాకినాడ, వారి ఖాతాకు చెల్లించునట్లుగా జమకట్టి, సదరు చలానా, అభ్యర్థనతోకూడా జతపరచి పంపవలెను. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్ అండ్ బి)కాకినాడ వారికి చెల్లించునట్లు పంపిన క్రాస్‌డిమాండ్ డ్రాఫ్టులు, లేక పోస్టల్ ఆర్డర్లు కూడా టెండరు డాకుమెంట్లు ఖరీదు క్రింద అంగీకరింపబడును.

6. తేది 16 –4 –75 లోగా అందుకొనబడు సక్రమమైన దరఖాస్తులకు, తేదీ 21 –4 –75 మరియు 28 –4 –75 వరకు పని దినములలో, సూపరింటెండింగు ఇంజనీరు, ఆర్ అండ్ బి, సర్కిల్, కాకినాడవారి ఆఫీసునందు సమ్మతి చేయబడును.

7. తొలుత్తూరా టెండరు షెడ్యూల్లు పంపబడగోరు దరఖాస్తుదారుల్లు, సదరు టెండరు షెడ్యూల్లు పోస్టుద్వారా పంపబడుటకై, తమ దరఖాస్తుతో కూడా తమ వ్యవహార ఖర్చుగా 25 పైసలు మోతాదు X40 పైసలు మోతాదు కువరు జతపర్చి పంపవలెను. పోస్టుద్వారా టెండరు షెడ్యూల్లు పంపబడినవుడు, రవాణాలో జరుగగల ఆలస్యములకు మరియు నష్టములకు మాత్రం క్రింద నవలమువారు యేట్టి బాధ్యత వహింపరు.

8. ఏ కారణములను తెలుపక, సూపరింటెండింగు ఇంజనీరు, యే టెండరునుగాని, లేక అన్ని టెండరులనుగాని అంగీకరించుటకు గాని, త్రోసివేయు అధికారమును రిజర్వు చేసికొని యున్నారు.

9. ఏ పరిస్థితులలోగాని టెండరు షెడ్యూల్లు ఖరీదు తిరుగు తమ యివ్వబడదు.

10. ఇ. పి. డి. కేటుండు అందుకొనబడు టెండర్లు మరియు షెడ్యూల్లు తదితర అధికారులు అందుకొనబడిన టెండర్లు ఆలోచింపబడవు.

11. టెండర్ల మీదటి రేట్లు పన్నులు లేకుండా కోట్ చేయవలెను. పన్నులు విడిగా తెలుపకొనవలెను.

టి. కృష్ణమూర్తి,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి., ఆర్ అండ్ బి, సర్కిల్,
కాకినాడ.

ఆంధ్రపత్రిక తేది 21.3.75.

2. ఎక్సైజ్‌సుంకం క్రింద రు. 2100 లు డిపాజిట్ చేయవలెను. ఈ సొమ్మును ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్ అండ్ బి)కాకినాడవారికి చెల్లించుటకు వీలు స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా మీదగాని (కాస్ట్ డి. డి. రూపములో పంపి, టెండరులో కూడా చెల్లించవలెను. ఇవేగ క్రింద చెక్కులు, బ్యాంకు గ్యారంటీలు లేక రోకడము అంగీకరింపబడదు.

3. టెండరు వారికి అభ్యర్థనలు అందుకొనబడు కడపటితేది 16 –4 –75.

4. ప్లాంటుయొక్క పూర్తి వివరములతో కూడిన టెండరు డాకుమెంట్లు పొందగోరువారు, వారిని సూపరింటెండింగు ఇంజనీరు(ఆర్‌అండ్‌బి)కాకినాడవారి మందు అభ్యర్థన ద్వారా మరియు టెండరు డాకుమెంట్లు ఖరీదు క్రింద ఆమ్మకపు విలువతోనవో చేరి పెట్టుటకుగా రు. 10 –45 వంతున చెల్లించి పొందవచ్చును.

5. టెండరు షెడ్యూల్ల ఖరీదును ఖజానాలో "882 పి. డబ్ల్యు. రెమిటెన్స్ 3 అదర్ రెమిటెన్సెస్" అనే హెడ్‌వద్ద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్ అండ్ బి)కాకినాడ, వారి ఖాతాకు చెల్లించునట్లుగా జమకట్టి, సదరు చలానా, అభ్యర్థనతోకూడా జతపర్చి పంపవలెను. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు(ఆర్ అండ్ బి)కాకినాడ వారికి చెల్లించునట్లు పంపిన క్రాస్‌డిమాండ్ డ్రాఫ్టులు, లేక పోస్టల్ ఆర్డర్లు కూడా టెండరు డాకుమెంట్లు ఖరీదు క్రింద అంగీకరింపబడును.

6. తేది 16 –4 –75 లోగా అందుకొనబడు సక్రమమైన దరఖాస్తులకు, తేదీ 21 –4 –75 మరియు 28 –4 –75 వరకు పని దినములలో, సూపరింటెండింగు ఇంజనీరు, ఆర్ అండ్ బి, సర్కిల్, కాకినాడవారి ఆఫీసునందు సమ్మతి చేయబడును.

7. తొలుత్తూరా టెండరు షెడ్యూల్లు పంపబడగోరు దరఖాస్తుదారుల్లు, సదరు టెండరు షెడ్యూల్లు పోస్టుద్వారా పంపబడుటకై, తమ దరఖాస్తుతో కూడా తమ వ్యవహార ఖర్చుగా 25 పైసలు మోతాదు X40 పైసలు మోతాదు కువరు జతపర్చి పంపవలెను. పోస్టుద్వారా టెండరు షెడ్యూల్లు పంపబడినవుడు, రవాణాలో జరుగగల ఆలస్యములకు మరియు నష్టములకు మాత్రం క్రింద నవలమువారు యేట్టి బాధ్యత వహింపరు.

8. ఏ కారణములను తెలుపక, సూపరింటెండింగు ఇంజనీరు, యే టెండరునుగాని, లేక అన్ని టెండరులనుగాని త్రోసివేయు అధికారమును రిజర్వు చేసికొని యున్నారు.

9. ఏ పరిస్థితులలోగాని టెండరు షెడ్యూల్లు ఖరీదు తిరుగు తమ యివ్వబడదు.

10. ఇ. పి. డి. కేటుండు అందుకొనబడు టెండర్లు మరియు షెడ్యూల్లు తదితర అధికారులు అందుకొనబడిన టెండర్లు ఆలోచింపబడవు.

11. టెండర్ల మీదటి రేట్లు పన్నులు లేకుండా కోట్ చేయవలెను. పన్నులు విడిగా తెలుపకొనవలెను.

టి. కృష్ణమూర్తి,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి., ఆర్ అండ్ బి, సర్కిల్,
కాకినాడ.

ఆంధ్రపత్రిక తేది 21.3.75.

రాష్ట్ర కాంగ్రెస్‌లో చీలికల వదంతులు: రాయ్ ఖండన

కలకత్తా, ఏప్రిల్ 6: యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్‌వద్ద గత బుధవారంనాడు జరిగిన సంఘటన నూరింగా పి. సి. సి. లో భేదాభిప్రాయాలు కలిగినవన్న వార్తలు నిరాధారమని ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎన్. రాయ్ అన్నారు.

బుధవారం నాడు అక్కడ ఒక సమావేశంలో శ్రీ జయప్రకాశ్ ప్రసంగించవలసి వుండగా ఆ సమావేశానికి "అటంకం" కల్పించబడింది. దానిపై వెలువడిన వార్త అబద్ధము, నిరాధారము, ఏదో వుద్దేశంతో కూడినది అని శ్రీరాయ్ వ్యాఖ్యానించారు. మొన్న అసెంబ్లీలో జరిగిన వ్యవహార నిర్వహణ ఇట్టి చీలికకు ఏ విధమయిన ఆస్కారము లేదని చెప్పారు. ఒక వర్గానికి జవాబిస్తూ తాము ఈ విషయం శ్రీ బ్రహ్మానందరెడ్డితో మాట్లాడలేదని, ఆయన ఆ సంఘటన గురించి ఎవరితోనూ మాట్లాడలేదని ప్రస్తావించారు.

కలకత్తాలో ఈ నెల 2 వ తేదీన శ్రీ జయప్రకాశ్‌పై దాడిపరిషత్, యువ కాంగ్రెసు కార్యకర్తలు జరిపిన "హింసమయిన దుర్వ్యవహారాన్ని" త్రివర్ణం ఇండియా పార్టీలో నిన్న జరిగిన సమావేశంలో ఒకతీర్మానం ఆమోదించారు. ఈ దాడి చాలా దీర్ఘమయిన సంఘటన, ముందుగా ఆలోచించి చేసినది, ప్రభుత్వము, పోలీసుశాఖ, ప్రధానమంత్రి అంతా కూడబలుక్కునే చేశారు, అని తీర్మానంలో పేర్కొనబడింది. ఇదంతా కాంగ్రెసు – కమ్యూనిస్టు కుట్ర ఫలితమేనని ఆరోపించబడింది. విద్యార్థులు, యువజనులు ఈ సవాలును ఎదుర్కొని ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాపాడాలని కోరింది. లోక్‌సభలో సోషలిస్టువర్గం నాయకుడు శ్రీ సమర్‌గుహ మాట్లాడుతూ ప్రధాన మంత్రిని నిందించారు. కేంద్ర రాష్ట్ర మంత్రి లేదా ఏ సభలోను పాల్గొనకుండా చూడాలని ప్రజలను కోరారు. శ్రీక్షితీశ్ రాయ్ చౌదురి (వ. బెం. నవనిర్మాణ సమితి) మాట్లాడుతూ ఏప్రిల్ 6 న చేయుమంది కలకత్తా యూనివర్సిటీ ఎదుట ఈ సంఘటన నట్టి నిరసనగా ధరణా జరుపగలరని తెలిపారు.

బీహార్ పర్యోదయ నాయకులు శ్రీ త్రిపురారిశరన్‌సింగ్, శ్రీ హేంనారాయన్, శ్రీ ప్రమోద్‌కుమార్ ఒక ప్రకటనలో ఈ సంఘటన చూడగా కాంగ్రెసు సార్వభౌమత్వాన్ని సాయకులకు ప్రజాస్వామిక విలువలలో విశ్వాసం నశించినట్లు విశద మవుతోందని పేర్కొనారు.

ముజఫర్‌పూర్‌లో దుకాణాలు నిన్న మూసివేశారు. విద్యార్థులు వూరేగారు. లాయర్లను పని నిలిపివేయాలని న్యాయవాద సంఘం ఆయన తెల్పారు.

ఇంటర్ సెప్టెంబరు ప్రయివేటు అభ్యర్థుల దరఖాస్తు గడువు

హైదరాబాదు, ఏప్రిల్ 6: ఇంటర్ మీడియెట్ సెప్టెంబరు పరీక్షలకు హాజరు కాదలచిన ప్రయివేట్ అభ్యర్థులు ఆలస్యరుసుం ఎగ్జిక్యూషనుతో మే 31 లోగా దరఖాస్తులు పంపుకోవలెను. జూన్ 10 వ తేదీ వరకు రు. 5, 20 వ తేదీవరకు రు. 10, 30 వ తేదీ వరకు రు. 35 ఆవరాధ రుసుముతో దరఖాస్తులు పంపవచ్చు. రు. 1—50 పేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో చెల్లించి చలాను ఇంటర్‌సిడియట్ పరీక్షా బోర్డుకు పంపి దరఖాస్తు ఫారాలు తెప్పించుకోవచ్చు –అని బోర్డు కార్యదర్శి శ్రీ జి. గోపాలస్వామి ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

దేశావసరాలకు తగినన్ని ట్రాక్టర్లు 1974-75 లో ఉత్పత్తి వివరాలు

న్యూఢిల్లీ ఏప్రిల్ 6: 1974—75 లో దేశంలో 31,292 ట్రాక్టర్లు ఉత్పత్తి అయినాయి. ఇవి దేశంలో నున్న వ్యవసాయావసరాలకు సరిపోతాయని భావించబడింది. అంటే ఇందులో ఒక విధంగా స్వయం సమృద్ధి సాధించినట్లేనని భావించవచ్చు. ఇటీవం విడుదలైన పీటి ఉత్పత్తిని గురించిన లెక్కలు ఈ విషయం తెలియచేస్తున్నాయి.

1973—74 లో 24,425 ట్రాక్టర్లు మాత్రమే ఉత్పత్తి అయినాయి. అంటే 74—75 లో పీటి ఉత్పత్తి 28 శాతం పెరిగిందన్నమాట. ఈ సంవత్సరంలో విద్యుత్‌కోత, విడిభాగాల కొరతవంటి ఎన్నో ఇబ్బందులు నెదుర్కొని ఈ అభివృద్ధిని సాధించడంవల్ల, ఈ పరిశ్రమ గణనీయమైన అభివృద్ధి పథంలోనే చెప్పవచ్చు.

మనదేశంలో తయారైన ట్రాక్టర్ల ఎగుమతి కూడా బాగానే పెరిగింది. రు. 351 లక్షల విలువగల ట్రాక్టర్లు ఈయేడాది ఎగుమతిచేయడం జరిగింది. వీటిని ఎక్కువగా ఆసియా, ఆఫ్రికా దేశాలైన ఆఫ్ఘనిస్తాన్, ఇండోనీషియా, టర్కీ, టాంజానియా, సోమాలియా, ఉగాండాలకు ఎగుమతిచేశారు.

పాకిస్తాన్‌తో యుద్ధంలో ప్రయోగించిన రాకెట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 : 1971 భారత పాకిస్తాన్ యుద్ధంలో తూర్పు రంగంలో పాకిస్తాన్ సైన్యాలపై ప్రయోగించబడిన రాకెటు దాంపోని బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్మాణమయినదేనని నాటి నమూనాలు కూడా అక్కడ రూపొందించబట్టివే పని ఇన్‌స్టిట్యూట్‌లో రాకెట్ మరియు అంతరిక్ష ఇంజనీరింగ విభాగం శాఖ ఆచార్యుడు శ్రీ జి. డి. పంత్ వెల్లడించారు. 90 మి.మీ వ్యాసం గల రాకెట్లు 14 కి. మీ. దూరం వరకు వెళ్లగలవని ఆయన చెప్పారు.

భారతీయ జగోళ శాస్త్ర విషయాల సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఆ రాకెట్ ఒక మూడు అంగుళాల శతఘ్నిలో ఆమర్చబడిందని, సరిహద్దు రక్షక దళం వారు వాటిని ఒక జీప్‌పై వుంచి ప్రేలారని, ఒకే సమయంలో ఒక జీప్‌నుండి నాలుగు చొప్పున ప్రయోగించబడేవని వివరించారు. శ్రీ పంత్ 1964లో రక్షణశాఖ కొలువు నుంచి విరమించుకున్నారు. ఈఇన్‌స్టిట్యూట్‌లో రాకెట్ నిర్మాణ విభాగం ఏర్పాటు చేశారు. 1971 డిశంబరు 13న రాకెట్లు ప్రయోగించబడినట్లు ఆయన వెల్లడించారు. ఈ రాకెట్ మనూరు రు. 1500 విలువగల అల్యూమినియం కేసింగ్‌తో తయారయిందని, అయినా అది శత్రు దళాలలో భయాందోళన రేకెత్తించడానికి తోడ్పడిందని చెప్పారు. మరో 20 రాకెట్ల పశ్చిమరంగం కోసం నిర్మించి ఇమ్మని అడిగారుగాని ఈ లోగా యుద్ధం ముగిసిందని అన్నారు. ఈ విభాగంలో ఇప్పుడు 5 కి. మీ. దూరం వెళగల రాకెట్లు తయారవుతున్నవని వాటిలో నాంగిలిని ఒకే ప్రయోగ సాధనంలో వుంచడం జరుగుతుందని ఒక జవాన్ వాటిని తన నీపుపై మోసుకెళ్లగలడని వివరించారు. ఇప్పటికి ఐదు రకాల రాకెట్లు ఈ విభాగంలో నిర్మాణమయిన వన్నారు. ఈ విభాగానికి ఆరుగురు ఫెకల్టీ సభ్యులు కృషిచేసి రాకెట్ నిర్మాణం గావించారని, ఇతర సిబ్బంది 30 మంది వున్నారని, బడ్జెట్ రు. 2 లక్షలని వెల్లడించారు.

అంతరిక్ష పరిశోధన సంస్థ ఈ విభాగంలో ఇద్దరు విద్యార్థులకు స్కాలర్‌షిప్ లివ్వడం ద్వారా సహకరిస్తోందన్నారు.

వరాలు కురిపించడానికి మేఘాలను తగు విధంగా కదిలించగల ప్రత్యేక తరహా రాకెట్లను తమఇన్‌స్టిట్యూట్ అభివృద్ధి చేస్తోందని తెలిపారు. విమానాల వాడకం కంటే ఇది తక్కువఖర్చు అని చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే
మొబైల్ క్లెయిమ్సు ఆఫీసు

తేదీ 9 –4 –1975 నాడు రాజమండ్రి నూజివీడు టెండరులు, తేదీ 10 –4 –75 నాడు కర్నూలు టవును సందును దక్షిణ మధ్య రైల్వే మొబైల్ క్లెయిమ్సు ఆఫీసు, ఉదయం 10 –30 నుండి మధ్యాహ్నము 13 –00 గంటల వరకున్ను మరియు మధ్యాహ్నము 14 –00 గంటల మొదలు సా. 18 –00 గంటల వరకున్ను పని చేయును. కాబట్టి సదరు స్టేషనులందు సైన తెలుపబడిన తేదీలలో రు. 1000 ల విలువ వరకు బుక్కు చేయబడిన గూడ్సు మరియు పార్సిళ్లు తాలూకు నిల్వ వున్నటి యు, చేయబోవునట్టియు క్లెయిములు మరియు కాంపెన్‌సేషనులు యీ మొబైల్ క్లెయిమ్సు ఆఫీసునందు పరిష్కరింపబడును.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

Pub. 4-74-75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు
ప్రాజెక్టు విభాగము
నాగార్జునసాగర్ ప్రాజెక్టు
కుడికాలువల సర్కిల్ — కారంపూడి

టెండరు నోటీసు నంబరు 5/74-75 & 7/74-75 తేదీల పొడిగింపు

1. టెండరు నోటీసు నెంబరు 5/74—75 మరియు 7/74—75 నందు ప్రచురించబడిన పనులకు టెండర్లు తీసుకొను తేదీ పొయంత్రము 4 గంటలు. 25—3—75 మరియు 2 –4—75 నుంచి సాయంత్రం 4.00 గంటలు 21—4—75 వరకు పొడిగింపబడినది. టెండర్లు అదే రోజున సాయంత్రము 4.30 గంటలకు తెరువబడును.

2. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 12.4.75 వరకు తీసుకొనబడును

3. టెండరు ఫారములు ది. 15.4.75 నుండి ది. 17.4.75 వరకు ఇవ్వబడును.

4. పై టెండరు నోటీసులోని యితర నిబంధనలందు మార్పు లేదు.

డి. శ్రీనివాసులు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
నాగార్జునసాగర్ కుడి కాలువల సర్కిల్,
కారంపూడి, 27—3—75.

అక్రమంగా 15 గురు వాక్సినేటర్ల తొలగింపు

నల్గొండ, ఏప్రిల్ 5: శేజి డి.ఎం.అండ్ హెచ్. ఒ. డాక్టర్ (మిసెస్) వెంకట్రమ్మపై పదిహేనుమంది వాక్సినేటర్ల ఉద్యోగాలను పీకివేయించినందుకు ఆమె చర్యను గర్హిస్తూ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య, వైద్యసిబ్బంది సంఘం జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ ఎం.సయీదుద్దీన్ అహ్మద్‌ఖాన్ ఒక ప్రకటన చేశారు. ఆమెను డెప్యూటీ డి.ఎం. అండ్ హెచ్.ఒ.ల తత్సంబంధ ఆదేశం సిబ్బంది, పోలీసుసంఘ సభ్యులు తప్పుత్రోవలో పెట్టారని, ఈ వాక్సినేటర్లు 170 ఫిబ్రవరి 27న డైరక్టుగా నియమించబడ్డారని, వారు సర్వీసులో అంతరాయం లేకుండా పనిచేస్తున్నారని ఆయన చెప్పారు. అంతేకాకుండా వారికి వారి క్రమేడు ఇంక్రిమెంట్లు మామూలుగా వస్తున్నాయని, ఇప్పుడు వారిని 10 (ఎ) (1) ప్రభుత్వ సర్వీసుల నిబంధనలుక్రింద తీసివేసారని, ఈ నిబంధనలు వారికి వర్తించవని ఆయన తెల్పారు.

వాక్సినేటర్లపై ఇట్టి చర్యతీసుకున్న వారిపై తక్షణం చర్య తీసుకుని, వారిని సర్వీసులో అంతరాయం కల్పించకుండా తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని కార్యదర్శి ముఖ్యమంత్రికి, ఆరోగ్య మంత్రికి, వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

కార్మిక సంఘాల వార్షిక జమాఖర్చుల సమర్పణకు గడువు

హైదరాబాదు, ఏప్రిల్ 5: కార్మిక సంఘాల రెజిస్ట్రారు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో పనిచేస్తున్న కార్మిక సంఘాలు కార్మికసంఘాల చట్టం క్రింద 1974వ సంవత్సరానికి సంబంధించిన వార్షిక జమా ఖర్చుల వివరాలను కార్మికసంఘాలరెజిస్ట్రారు, కర్నూలు నకు సమర్పించాలని కోరారు. కార్మిక సంఘాలు వాటిని ఏప్రిల్ 30వ తేదీలోపలకాని ఆ తేదీన కాని చేరేలాంపాలని, లేనిపక్షంలో చట్టంలోని నిబంధనల ప్రకారం అట్టి కార్మికసంఘాలను రద్దుచేయడానికి తగుచర్య తీసుకొనబడుతుందని ఆయన తెల్పారు.

కార్మికులకు గౌరవస్థానం: శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: దేశసంపద అభివృద్ధికి కారకులైన కార్మికులకు సమాజంలో గౌరవనీయమైన స్థానం లభించినప్పుడే దేశంలో దారిద్ర్యాన్ని పూర్తిగా తుడిచిపెట్టడం సాధ్యం అని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ గత రాత్రి ఇక్కడ అన్నారు.

ఆయన 68 వ జన్మదినోత్సవ సందర్భంగా ఢిల్లీ వసతులు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ప్రసంగిస్తూ, కష్టజీవులను పీడించేవారికి దేశంలో సుఖము, గౌరవము లభించరాదని శ్రీ రాం అన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి "గరీబీ హటావో" నినాదాన్ని ఇవ్వగా, దాని వెనుకనున్న భావాన్ని తాము వివరిస్తున్నామన్నారు ఆయన. పొలాలలోను, కర్మాగారాలలోను ఉత్పత్తి అయేదే సంపద. అలాగాని ధనవంతులు ఇనుప మంచాలల్లో దాగివున్న బంగారంకాదు.

ఈ సంపదను ఉత్పత్తిచేసేవారు తమ సంక్షేమంకోసం కష్టించినప్పుడే దేశంనుంచి దారిద్ర్యం తొలగిపోతుందిగాని, తమను స్వార్థానికి వినియోగించుకునే వర్గాలకోసం కష్టించినంతకాలం అది తొలగదన్నారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సన్మానసభకు అధ్యక్షతవహించి ప్రసంగిస్తూ, బలహీనవర్గాల సమున్నతికు శ్రీ రాం అంకితమైనవారని అన్నారు. ఉన్నత కులాలలోని వెనుకబడినవర్గాల సంక్షేమానికి కూడా ఆయన పనిచేశారని తెలియజేశారు.

షెడ్యూల్డు కులాల వారిలో అక్షరాస్యత పెరిగిందని, 1937 లో వీరిలో ఈ శాతం 1.9 గా ఉండగా, 1971 లో ఇది 14.71 శాతానికి పెరిగిందని ఆయన అన్నారు. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఉద్యోగాలకు షెడ్యూల్డు కులాలు, జాతులకు కేటాయించిన కోటాలు పూర్తిగా భర్తీ అయినాయని శ్రీ రెడ్డి వివరించారు.

వెనుకబడిన వర్గాల సంక్షేమానికి నాల్గవ ప్రణాళికలో రు. 142 కోట్లు కేటాయించగా, అయిదవ ప్రణాళికలో 225 కోట్లు కేటాయించినట్లు తెలియచేశారు.

శ్రీ రెడ్డి, ఢిల్లీ ప్రధాన కార్య నిర్వాహణాధికారి శ్రీ రాధారమన్, మరికొందరు ప్రసంగిస్తూ, వ్యవసాయం, రైతేతరులు, లాకోకలు, రక్షణశాఖలలో దేనిని అప్పగించినా దానిని విజయవంతంగా నిర్వహించే సామర్థ్యం శ్రీ రామ్‌కు కలదన్నారు.

ఉద్యోగులు-ఉద్యోగాలు

హైదరాబాదు, ఏప్రిల్ 6: పంచాయతీరాజ్యశాఖ కార్యదర్శి శ్రీ దిలీప్‌కుమార్‌కు 45 రోజుల జీతంమీద శలవు మంజూరయింది. ఈయనకు ప్రత్యామ్నాయంగా శ్రీ పి. వి. రత్నంను పంచాయతీరాజ్య కార్యదర్శిగా నియమించారు.

శ్రీ జి. డి. కురేషి శలవునుంచి రాగానే పంచాయతీరాజ్య కార్యదర్శిగా బదిలీ అయిన శ్రీ పి. వి. రత్నంస్థానే పురావస్తుశాఖ కమిషనరుగానున్న, రిజిస్ట్రేషన్ శాఖ కార్యదర్శిగాను నియమించబడ్డారు.

వల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ సర్జన్ డా. ఎం. గోపాలరెడ్డి నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి సివిల్ సర్జన్ మరియు సూపరింటెండెంటుగా బదిలీ అయినారు. అక్కడ ఇంతకుముందు పనిచేస్తున్న డా. హరిశ్చంద్రను ఇంతకుముందే బదిలీ చేశారు.

జీతంమీద శలవులో వెళ్లిన శ్రీ టి. ఆచ్యుతరామయ్య తిరిగిరాగానే జాతీయ రహదారుల చీఫ్ ఇంజనీరుగా నియమించబడ్డారు. అంతకుముందు ఆ బాధ్యత నిర్వహిస్తున్న శ్రీ తలాల్‌బేగ్‌ను హైదరాబాదు తగ్గించి క్రింది ఉద్యోగంలో హైదరాబాదు హెడ్‌క్వార్టర్సు సర్కిల్, రహదారులు, భవనాల సూపరింటెండింగు ఇంజనీరుగా నియమించారు. ఇంతకుముందు ఈ బాధ్యతను అదనంగా నిర్వహిస్తున్న చీఫ్ ఇంజనీరు కార్యాలయంలోని ప్లానింగు డిజైన్లు ఇంజనీరును ఆ బాధ్యత నుంచి విడుదలచేస్తారు.

కరీంనగర్ జిల్లా సిరిసిల్లలోని సహకార విద్యుత్ సరఫరా సంస్థలో డిప్యూటీ రిజిస్ట్రారుగా పనిచేస్తున్న శ్రీ పి. భీమారావును బదిలీచేసి ఆదిలాబాదులోని సహకార నూలు మిల్లు డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించే నిమిత్తం చేయగ్గలు వస్త్రాల డైరెక్టరుకు అప్పగించారు.

ఆదేవిధంగా సంధ్యాల నూలు మిల్లులో డిప్యూటీ రిజిస్ట్రారుగా నియమించే నిమిత్తం విజయవాడలోని సహకార శిక్షణా సంస్థ (ట్రైనింగ్ (డిప్యూటీ రిజిస్ట్రార్)ను బదిలీచేసి హైదరాబాదు చేనేగ్గలు వస్త్రాల డైరెక్టరుకు అప్పగించారు.

మహబూబ్‌నగర్ డివిజనల్ సహకార అధికారిగాఉన్న డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఎం. జోగయ్యను బదిలీచేసి జిల్లా సహకార ఆడిట్ అధికారిగా సంగారెడ్డిలో నియమించారు.

గన్నవరం రక్షిత మంచినీటి పథకం

రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. జలగం వెంగళరావుగారు ది 20—1—75 (సోమవారం)న కృష్ణాజిల్లా గన్నవరంలో నుంరక్షిత మంచినీటి సరఫరా పథకమునకు శంకుస్థాపన చేసిన విషయం ఎల్లరకు విదితమే. సదరు స్కీము రు. 9,00,000 వ్యయంతో మంజూరు కాబడిన వాటిలో ప్రస్తుతం దిగువ రెండు వర్కులకు టెండర్లు పిలవడమైనది.

ఆర్. సి. నం. 4/75. తేది 4-3-75

టెండరు నోటీసు

గన్నవరం మంచినీటి పథకానికై దిగువ రెండు వర్కులుగానూ సీలువేసిన టెండర్లు విజయవాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్.డబ్ల్యు.ఎస్) శ్రీ బి. వీరభద్రరావుచే ది 7—4—75 సాయంత్రం గం. 3—00 వరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం 3—30 గంటలకు తీసుకొనబడిన టెండర్లు అప్పటికి పోటాపోటీగా వున్న టెండరుదార్ల సమక్షములో, పై పేర్కొనబడిన వారుగాని, వారిచేతికారం పొందినవారిచేగాని తెలుపబడును. టెండరుపై డ్యూలు, యితరవివరాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్. డబ్ల్యు. ఎస్) Spl. INVN DIVN విజయవాడ (సత్యనారాయణపురం) కార్యాలయంలో తెలుసుకొని టెండర్లుగూడా అప్పటికి నిర్ణీత కాలం గడువులోపు అందజేయవలయును.

S. No.	Particulars of Tenders	Cost of Tender Schedule	Sales Tax	Tender Deposit
1.	Construction of 30,000 gall capacity R.C.C. O.H.S.R. for P. W. Scheme at Gannavaram (1st Call)	Rs. 10/-	0-30	Rs. 2000/-
2.	Construction of suction well-cum-pump house of 10' dia near Davajigudem village M. 15/6 + 168 of Eluru Canal for P. W. Scheme at Gannavaram (1st Call)	Rs. 10/-	0-30	Rs. 300/-

అర్హులు గల అధికారి ఏ టెండరునైనను ఏ కారణము తెలుపకనే అంగీకరించు మరియు తిరస్కరించు అధికారము పొందియున్నారు.

(సం) జాస్తి వెంకటేశ్వరరావు,
సర్పంచ్, గన్నవరం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనుల (రహదార్లు మరియు భవనములు) శాఖ
చీఫ్ యింజనీరు వారి కార్యాలయము
ఎర్రమంజిల్, హైదరాబాదు–500004.

రెండవ పిలుపు - చిట్ టెండరు నోటీసు
No. 2885—T2 –TA1 –75–7 Dt. 22 –3 –75

ఈ క్రింద నుదహరించిన పనికి సీలు వేసిన టెండర్లు రెండవ తరగతిలోను అర్హత రిజిస్టరైన కాంట్రాక్టర్ల వద్దనుండియు పేరు పొందిన ఫర్మ్‌లనుండియు మరియు చీఫ్ ఇంజనీరువారిచే అనుమతించబడిన కాంట్రాక్టర్ల వద్దనుండియు చీఫ్ ఇంజనీరు రహదార్లు మరియు భవనములు శాఖవారిచే గాని లేక వారిచే నిర్దేశింపబడిన అధికారిచేగాని తేది. 23—5 –75 సా. 3—00 గంటల వరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 3.30 గంటలకుతెరువబడును.

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

హెడ్ ఆఫీసు: 1177, బుధవార్‌పేట, పూనా—2.

సంతోషపూర్వకంగా తెలియజేస్తున్నారు

తమ

విశాఖపట్నం బ్రాంచిని

26-15-46, మెయిన్ రోడ్, విశాఖపట్నం నందు

నేడే 7 ఏప్రిల్ 1975 ఉ॥ 9-05 గం॥కు

ప్రారంభించుచున్నారు.

శ్రీ బి. కె. రావు, IAS

(చేర్‌మన్, విశాఖపట్నం పోర్టు ట్రస్టు)

ప్రారంభోత్సవం చేయుటకును,

శ్రీ కె. జయ భారత రెడ్డి, IAS

(కలెక్టర్, విశాఖపట్నం జిల్లా)

కార్యక్రమానికి అధ్యక్షత వహించడానికి

దయతో అంగీకరించారు.

ఎల్లరకు యిదే మా హృదయపూర్వకాహ్వానము

దేశ స్థితిగతులపట్ల శ్రీ సంజీవరెడ్డి ఆవేదన

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, ఏప్రిల్ 5: దేశ ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వం పాకటలు, ప్రజల బాధ్యతల గురించి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న నిక్కడ ఒక సభలో విశదంగా వివరించారు.

ఇక్కడ పి. జి. సెంటరు నాలుగవ హాస్టలు రోజు సందర్భమున ఏర్పాటు అయిన ఈ సభకు ఆ సెంటరు ప్రత్యేకాధికారి కోరాడ సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షత వహించారు. విద్యార్థి ప్రభాకర్ రెడ్డి సభ్యులకు స్వాగతము చెప్పారు. రంగారెడ్డి ప్రార్థనతో సభ ప్రారంభమయింది. అధ్యక్షులు హాస్టలు నిర్మాణము తెలుపుతూ సాధ్యమైనన్ని సౌకర్యాలు చేసినామన్నారు. యిప్పటి విద్యార్థులకు కొన్ని అసౌకర్యమైన పరిస్థితులు వున్నా ఆత్మపరిశీలనకు సహకరించ గలవన్నారు.

జూనియర్ విద్యార్థులైన రాజరాజేశ్వర ప్రసాద్ రంగనాయకులు వై. వి. శేషయ్య, సీనియర్ విద్యార్థులకు సీట్లు చెప్పుతూ వారి సహకారమునకు ధన్యవాదాలర్పించారు. సీనియరు విద్యార్థులైన నాగిరెడ్డి, కృష్ణసాయి, జూనియర్లు ఉపన్యాసాలకు కృతజ్ఞత తెల్పి వారిని కూడా బాగా చదువుకొనమని పరీక్షలో మంచి ఫలితాలు తేవలెననికోరారు.

శ్రీ సంజీవరెడ్డి ఉపన్యాసం

శ్రీ సంజీవరెడ్డి ఇట్లా ఉపన్యసించారు. చాలాకాలమైన తరువాత విద్యార్థులను కలిసే భాగ్యం కలిగింది.



ఒకప్పుడు మొరార్జి దేసాయి ఈ ప్రాంతానికి వచ్చినపుడు జనరల్ ఆస్పత్రి, మెడికల్ కాలేజి, హాస్టల్ వగైరాలు ఏర్పాటు చేయగలనని సభలో హామీయిస్తే, ఆయన ఈ కొండ ప్రాంతాలలో యిలాంటి నిర్మాణాలకు ఏలా వాగ్దానములు చేసెద వన్నారు. దేవుడు దయవుంటే అసాధ్యమైనదేదియు లేదని నేను కష్టపడి అవేకాక ఇంజనీరింగు కాలేజి క్రికెట్ లంపైకి రోడ్డు యింకా ఎన్నో అవసరమైన ప్రాజెక్టులను నిర్మించ గలిగాను.

మా రోజులలో స్వరాజ్యం వస్తుందని కాని లేక పెద్దపెద్ద పదవులు వస్తాయని గాని ఆశతో మేము అప్పుడు చదువు మానేసి జైళ్లకు పోలేదు. మీకు అనాడు దేశం ఏ స్థితిలో వుండేదో వూహకు కూడా అందదు. మేమందరం అప్పుడు ఇంగ్లీషువారి ముందర మనవలం, కలెక్టరు బంగళాలో నిలుచుకొని మాట్లాడేదానికి కూడా తాహతు వుండేది కాదు. గాంధిగారు కాలేజి వదలిపెట్టమన్నారు. వేలాదివేలు అవన్నీ చేశారు. లాయర్లను కోర్టుకు పోవద్దంటే అనేకమంది అలాగే చేశారు. రాజెన్‌బాబు, మోతిలాల్, ప్రకాశం వీరంతా అలాగ చేసినవారే. యిప్పుడు దేశాన్ని చూస్తే నిద్ర పట్టలేదు. నవ యువకులు మీరంతా దేవు ఏమవుతారో అని భయం వేస్తున్నది. ఈ 5 ఏండ్లలో ఆర్థిక పరిస్థితులు ఎలా మారినాయో చూడండి. ఈ 50 వెలలు వూరికే ఎలా వుంటుందో అని చూస్తూ వుంటిని. యిప్పుడు మరల ఏదో ఒక మంత్రి పని లేక ఎం. ఎల్. ఏ. కావాలని నేను దిగడం లేదు. దేశం బాగుపడితే చూసి సంతోషించుదామని ఆశ—ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో 10 మంది మంత్రులు లుండేవారు. యిప్పుడు మంత్రుల సంఖ్య పెరిగింది. అన్ని పెరిగాయి కాని మనమెక్కడ పోతామో తెలియదు. నేను ఎవ్వరిని ఆక్షేపణ చెయ్యను. ఉన్న దున్నట్లు చెప్పుకోవలసి వచ్చింది.

గరీబిహటావో అన్నారు. ఎన్నికల్లో గెలిచారు. ఎన్నో పనులను చేస్తామంటే ఎవ్వరు వద్దన్నారు? కోడలే కొడుకును కంటానంటే అత్తగారు వద్దంటారా! కోడలు పైన కోపమున్న రాబోయే మనుమని పైన ప్రేమయే గదా! కనిపించేదేమిటి? మరి ఎన్నాళ్లు యిలా చూస్తూవుండడం? జరిగిందంతా చూస్తే బాధ కలుగుతుంది. ప్రజా స్వామ్యానికి యిదే దోవ అయితే ఎలా కష్టం వస్తుంది. ఈ మధ్య మద్రాసులో అనుకొంటూ యిందిరమ్మగారు మాట్లాడుతూ తనను పదవినుండి తొలగించాలని చూస్తున్నారని అన్నట్లు పత్రికలలో చూచాను. ఎవ్వరన్నారో, ఎందుకనో? తెలియదు.

పార్టి డబ్బు వసూలు చేస్తే, రశీదులు యిచ్చి పెద్దవారికి లెక్కచెప్పే వాళ్లం. ఎవ్వరు పడితే వారు వసూలు చేయడంలేదు. యిప్పుడు కాంగ్రెసు ఫండుకు కోట్లు వసూలయిన, ఈ మధ్య ఒక సీనియర్ కాంగ్రెసు కార్యకర్తతో నాతో ఏ. పి. సి. సి. లోను రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయాలలోనూ ఉత్తర ప్రత్యుత్తరాలకు పోస్టేజీకి కూడా డబ్బు లేదంటూ చెప్పారు. మరి డబ్బు కొందరి అల్మారాలలో వున్నదన్నారు. డబ్బు ఆఫీసులో గాని బ్యాంకులో గాని వుండాలి గాని, యిండ్లలో ఉంచుకొనే పనెందులకు? వెనుకటి పద్ధతులు నైతికసిద్ధాంతాలు టోయాయి యిక కొద్దికాలం పోతే కాంగ్రెసుకు వేరే డబ్బు ఎందుకు అని బ్రైబరీలో తీసుకుంటారేమో!

యిక అవినీతి సంగతి— ముందు లేదా అని మీరడగ వచ్చు, ఉండినది. శ్రీరాముని కాలములో కూడ ఉండినదే—ఎట్లంటే, మీ రెవ్వరైనా ముఖ్యమంత్రి వద్దకో లేదా ఆఫీసర్ల వద్దకో పోవలసినపుడు మీదీటి తీసుకొనిపోయి లోపలనుండి ఉత్తర్వు తెచ్చిన జవాబుకు మీరు సమ్మతించిడబ్బు యివ్వడం, లేదా మీకాగితం ఏదైన ఆఫీసులో ఎలా వెనుకబడియుంటే పైకి తెచ్చినందులకు గుమస్తాకు 5, 10, లు యివ్వటం. (వారి జీతాలు తక్కువ కాబట్టి) జరుగుతూండేది నిజానికి అది అవినీతి అనిపించుకోదు. ఈ నడు పెద్దపెద్దవారి స్థాయిలో అవినీతి ప్రబలినదంటే దేశం ఎలా అయిపోతోందో చూడండి! నగర్‌వాలా విషయం చూడండి. నేను పత్రికలలో చదివాను. ఒక 60 రు.కు చెక్కు ఒకటి యిస్తే, అది సక్రమముగా లేక పోతే బ్యాంకువారు డబ్బు యివ్వక వాపసు చేస్తారు. అలాంటప్పుడు చెక్కు, లేక కలం లేక కాగితం లేక ఎవ్వరో ప్రధానిగారి సెక్రటరి గారి గొంతు అని అసలు తెలియక పోయినను, 60 లక్షల రూపాయిల డబ్బు సూట్‌కేసులో పెట్టి వంపినారంటే ఎక్కడయినా జరుగునందా! దీనిలోని నిజాన్ని, వత్తా చేయడానికి ఒక జడ్జిని నియమించలేక పోయారు. ఇందిరమ్మగారు నేరుగా పైఅంతస్థుకు వచ్చిన ఆదృష్ట వనితి— ప్రస్తుతమములోనే అ. ఐ. కాంగ్రెస్ అధ్యక్షురాలు అయినది. తరువాత ప్రధానమంత్రి. ఆమె గారు పెద్ద పైస్థాయిలో పెరిగినారు. ఆమె మాబోటి వాళ్లకు 1000 రూపాయిల్లు ముందు వున్నారు. వరుగు పోటీలో ఎలా గెలుస్తాము?

ఆమెగారి వద్ద మూడు రకాల మనుషులు, స్నేహితులున్నారు. (1). అమ్మా మీరు మీ నాయనగారు కూడా చెయలేని పనులు చేశారు. ప్రపంచమంతా మిమ్ములను పొగడు చున్నది. అని ఏ ఉపమంత్రి పదవో లేదా మంచి శెనెస్సోపాంద వారు. (2). అమ్మా నీవుచెప్పినట్లు కుక్కకు 3 కాళ్లు ఉన్నాయి. 4 కాళ్లు సహజంగా ఉన్నవి తాము చెప్పినట్లు 3 అంటా మమ్మా అనే వారు. చవాన్‌గారు బుద్ధిశాలి. (3) ఒకకాలు ఏమైనా దెబ్బతగిలి పోయుంటే తప్పు అమ్మా కుక్కకు 4 కాళ్లే అనేవారు. అంటే వీరు ఒకటవ నంబరు శత్రువులు అన్నమాట. ఆమెకు పైరెండు రకాల వాళ్లే కావాలి. దేశం ప్రమాదస్థితిలో వుంది. మనకు ఆ 3వరకం నాయకులు కావాలి. దేశ క్షేమం కోసం వివిధ ఆరోపణల గురించి వ్యాయ విచారణ జరిపించాలి.

ఇక ధరల పరిస్థితి ఈ కాలంలో 1000 రూపాయలు జీతము వచ్చినా నిజాయితీతో బ్రతకడం కష్టం. 250 రూపాయలకు బియ్యంబస్తా, భూములుగాని, మామగారి ఆస్తిగాని, పుంటేతప్ప బ్రతకడం కష్టమే. యిలాంటి పరిస్థితులలో "గరీబిహటావో" ఒక అంగుళమేమైన తగ్గిందే నా చూడండి. 10 ఏండ్లయినా అంగుళము తగ్గలేదు. 30 రూపాయిల వడ్డీరద యిప్పుడు 120 రూపాయిలు. ఎంతసర్సెంటు ఎక్కువో చూడండి.

నన్ను తెలంగాణా, ఆంధ్ర తగాదాలలో రాలేదని తిరుపతిలో ప్రశ్నించారు. నేను విశాలాంధ్ర కొరకై పోరాడిన వ్యక్తిని. గాన నాకు ఉత్సాహం రాలేదు. వృథా ఉపన్యాసములిచ్చి నేనువెళ్లిపోతే ఏచేస్తే పిల్లవాండ్రు. స్నేహము కాలిస్తే ఏమి లాభం రాష్ట్రాన్నివిచ్ఛిన్నం చేయడానికి నా మనస్సుటస్సలేదు. నాకు ఏపార్టీలేదు. దేశక్షేమం ఆలోచించి అన్ని పార్టీల వారిని ఆందరి విద్యార్థులను కలసి వివరించి ఒక కార్యక్రమం నిర్ణయించుదామనుకొంటున్నాను. కొంతవ్యవధి యివ్వండి. తరువాత మీకు దారిచూపుతాను.

శ్రీ జయప్రకాశ్ నారాయణ గురించి నన్నిన ఒక ప్రశ్నకు జవాబుగా వారి గొప్పతనాన్ని గురించి ఆయన పదవులను ఆశించరు, వచ్చినను నిరాకరించిన విషయములను వివరించి ఈ నాడు దేశంలో ఆయనంతటివుని లేడని శ్రీ రెడ్డి అన్నారు.

తరువాత శ్రీమతి తారాబాయి విజేతలకు బహుమతులను యిచ్చారు. వందన సమర్పణ నాటికలతో సభ ముగిసినది.

కావలెను

ఈ క్రింది పూర్తిలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు మ్యూస్‌వెండర్లు కావలెను,

ఊరు	జిల్లా
పర్గి	హైదరాబాద్
పటాన్‌చెర్వు	మెదక్
	మేనేజరు, ఆంధ్రపత్రిక, హైదరాబాదు.

కనబడుటలేదు

పాలోలు వెంకటేశ్వర్లు వయస్సు 30 సం.లు, ఎరుపురంగు. ఎత్తు 5'—6" వెళ్లిన తేది 24—12—74 దరిశిలాలూకా రామభద్రాపురం, ప్రకాశంజిల్లా

నీవు యిల్లు విడిచివెళ్లిన దగ్గరనుండి నేను, మీ అమ్మ, నీభార్య చాలా బాధపడుతూవున్నాము. మంచమునుండి లెగవడంలేదు. నీ గురించి అన్నయ్య వాండ్లు తిరిగి తిరిగి వచ్చియున్నారు. కనీసం మమ్ముల వచ్చి చూడడానికైన రావలసినది. ఆలస్యమైతే మమ్ములను చూడలేవు— మీ వాన్న

పాలోలు ఆదివారాయణ

కోప్ ఫాబ్రిక్స్ చేనేతవస్త్ర ప్రదర్శనము మరియు

21 వ అఖిల భారత చేనేత వారోత్సవాలు

విజయవాడ జింఖానా క్లబ్ ఆవరణలో

6-4-1975 నుండి 17-4-1975 వరకు

అన్ని రకాల వస్త్రాలపై 10 పర్సెంట్ 10 (20 శాతము)

స్పెషల్ రిబేటు గలదు.

సోమవారం 7.4.75 కార్యక్రమం: రా. 7 గంటలకు— 'సమాజం మారాలి' నాటిక.

రా. 9.30 గం.కు— 'వాస్తవము' నాటకము.

ఆంధ్ర చేనేత సహకార సంఘము లిమిటెడ్, విజయవాడ

12 సంవత్సరాలలో ఈ కారు టైర్లు, బ్యాటరీ, స్టార్టర్ స్విచ్ మారినవి.

మారనిది కెనరా స్ప్రింగ్ ఒక్కటే!

టైర్లు అరిగిపోతవి. బ్యాటరీ శక్తివిహీనమవుతుంది. స్టార్టర్ స్విచ్ పనిచేయడం మానేస్తుంది.

కాని విపరీతమైన దిట్టతనం, ఎక్కువ మనుగడ, చక్కని సాగుదల కలిగిన కెనరా స్ప్రింగ్‌లు నిర్దోషంగా ఉంటూనే ఉన్నవి.

ఇది ఒక ప్రత్యేకమైన ఉదాహరణకాదు.

కెనరా స్ప్రింగ్ అలా సునాయాసంగా మనుతూనే ఉంటూ ఉంటుందని పర్యవేక్షణ నిరూపించింది. అందువల్లనే ఇండియాలోకల్లా ఎక్కువ అమ్ముడుపోయే లీఫ్ స్ప్రింగ్, కెనరా స్ప్రింగ్!

నిజానికి దిగుమతి చేసిన ఉక్కుకో తయారయ్యేవాటికన్నా గొప్పది!

ఇందుకు ఒక ప్రబల కారణం—నిశితమైన, నీలువుగా గ్రెయిన్ చేయబడిన మిశ్రమ ఉక్కును కావలసినంతగా వారే తయారుచేసుకుంటారు కెనరావారు. దానితో తయారైన కెనరా స్ప్రింగ్‌లు ఎంతటి ఎగుడు దిగుడ్లకైనా తట్టుకుంటవి.

కనుక స్ప్రింగ్‌లుమార్చవలసివస్తే, కెనరా స్ప్రింగ్ అనే చేయండి. ఇంతకన్నా మంచి మార్పుచేయలేరు.

కెనరా వర్క్స్ లిమిటెడ్

KAA/CW/1009

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు అండ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్,

హైదరాబాద్ వాటర్ వర్క్సు డివిజన్ నెం. 1.

టెండరు నోటీసు నెం. D 3/HWW/74-75 DB.

ఈ క్రింది తెలియచర్చిన పనులకు వానిచెదురుగా తెలిపిన తేదీలో సా.3—00 గంటలవరకు సీలువేసిన టెండర్లను ప్రఖ్యాతనంస్థం మేరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి.హెచ్. హైదరాబాద్, వాటర్‌వర్క్సు, డివిజన్ నెం.I ప్రకాశ్‌బాగ్, మలకుంటరోడ్, హైదరాబాద్‌వారికి చేరేటట్లు కోరబడుచున్నవి. టెండరర్ల గుర్తింపబడిన ఏజెంట్లు టెండర్లు తెరచు సమయంలో హాజరగుటకు అనుమతించబడెదరు.

క్రమసం.	పని మొత్తము	కాంట్రాక్టు విధానము	ధరావత్తు	పనిపూర్తి చేయవలసిన కాలము	సేల్సు టాక్సుతో చేర్చి టెండరు షెడ్యూలు ఖరీదు	టెండరుకు దరఖాస్తు చేయు ఆఖరు తేదీ	టెండర్లు లభించు తేదీలు	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది
2	3	4	5	6	7	8	9	
1.	మంచి నాణ్యతగల, 99.99% స్వచ్ఛమైన, సన్నపిగోత్రాలు గల మంచివేయబడినది నమూనా. (కెనెడా, ఆస్ట్రేలియా, బెల్జియం తయారీ)	ఎల్ ఎన్	1250	1 నెం	5—15	15.4.75	16.4.75 నుండి 23.4.75	30.4.75

నిబంధనలు:—(1) టెండరు డాకుమెంట్లను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి.హెచ్. హైదరాబాద్ వాటర్‌వర్క్సు, డివిజన్ నెం. I ప్రకాశ్‌బాగ్, గోషామహల్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వారినుండి ఏ పనిలోజతలోనైనను పొందవచ్చును. పై ఆఫీసు నుండి కొన్నటువంటి టెండరు డాకుమెంట్లపై తెలియచర్చిన రేట్లు మాత్రమే పరిగణించబడును.

2. టెండరు డాకుమెంట్ల ఖరీదును, టెండర్లు టెండర్లు దాఖలు చేయలేక పోయినప్పుడుగానిలేక, డిపార్టుమెంటు వాయిదా వేసినప్పుగాని తిరిగి చెల్లించబడదు.

3. టెండరు డాకుమెంట్ల ఖరీదును స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ హైదరాబాద్‌లో హెడ్‌ఆఫ్ అకౌంటు 882 P. H. and Sanitation cash remittances III other remittances, items adjustable by P. H. in favour of the Executive Engineer, Hyd. Water Works No. I towards the cost of tender forms' కు చెల్లించవలెను.

4. ధరావతు డబ్బును హెడ్ ఆఫ్ అకౌంట్ "843-Civil Depesits - Public Works Deposits, E. M. D. towards the supply of Pig lead in favour or the Executive Engineer P. H. Hyd. Water Works Division-I కు చెల్లించవలెను.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
పబ్లిక్‌హెల్త్ & మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు,
హైదరాబాద్.

DIPR 420 / Advt / 75.

రాజధానిలో రాష్ట్రపతి కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 6: రాష్ట్రపతి ఫఖరుద్దీన్ ఆలీ అహ్మద్ 17 వ తేదీ సాయంత్రం 6—10 గం. లకు విమానంలో ఇక్కడికి రాగలరు.

18 వతేదీన రాష్ట్రపతి జూబిలీ హాలులో మధ్యయుగం దక్కన్ చరిత్ర తెండవ భాగాన్ని లవిష్కరించుతారు. ప్రకాశం హాలులో జరిగే భూదాన ఉద్యమ సమావేశంలో పాల్గొంటారు. సాయంత్రం 6 గం. లకు లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రపంచ తెలుగు మహాసభలకు అంత్యోపన్యాసం చేస్తారు. ఏడున్నర గంటలకు విమానంలో బొంబాయికి బయలుదేరి వెడతారు.

ఉపరాష్ట్రపతి కార్యక్రమం

ప్రపంచ తెలుగు మహాసభలను ప్రారంభించే నిమిత్తం ఉపరాష్ట్రపతి శ్రీ బి.డి. జత్తి ఏప్రిల్ 12వతేదీ మధ్యాహ్నం బి.ఎ.ఎ. విమానంలో హైదరాబాద్‌కు రాగలరు. అదేరోజు సాయంత్రం 6 గం. కు లాల్‌బహదూర్ స్టేడియంలో తెలుగు మహాసభలను ప్రారంభించుతారు. మరునాటి ఉదయం తిరిగి ఢిల్లీకి బయలుదేరుతారు.

రు. 150 వేలు విలువగల బంగారుబిస్కత్తులు స్వాధీనం

కలకత్తా, ఏప్రిల్ 6: సుమారు రు. 150 వేలు విలువగల బంగారు బిస్కత్తులు నిన్న నిక్కడ ఒక నగల దుకాణంలో పట్టుబడినవి. అని బాంగ్లాదేశ్‌నుంచి దొంగచాటుగా రవాణా అయినట్లు, అనుమానించబడుతున్నది.

తనిఖీదారులో ఇంకా రు. 80 వేలు విలువగల కరన్సీనోట్లు, "ఆక్రమ లావాదేవీ"లకు సంబంధించిన పత్రాలు కూడా దుకాణంలో దొరికాయి. ఈ సందర్భంలో ఇద్దరు అరెస్టయారు.

ఇవి ఫిలెట్టాయొక్క 5 ప్రత్యేకతలు

ఇవి ఏ ఇతర 4-బాండ్ల ట్రాన్సిస్టర్‌లలో లేవు!

1 ప్రత్యేకత: పాయింటర్ నూదిని త్రిప్పేటందుకు హెచ్చు జాగా. పార్టువేవ్ 1, పార్టువేవ్ 2లో, స్టేషన్ల మధ్య చాలా హెచ్చు దూరం, అంటే స్టేషను దొరకడం చాలా సులభం. ఇతర 4-బాండ్ల ట్రాన్సిస్టర్లలో పార్టువేవ్ బాండు మీద, రేడియో సిలన్ వంటి స్టేషన్లు పట్టుకొనడం కష్టం, అయితే ఫిలెట్టా మీద— స్టేషన్ పట్టుకొనడం, 20% హెచ్చు సులభం.

2 ప్రత్యేకత: వైజ్ఞానిక విధానంతో తయారుచేసిన ఆకు-గ్రిల్. దీనిమూలంగా, శబ్దం స్ఫుటంగా, శక్తివంతంగా, బాహాటంగా వినబడుతుంది.

3 ప్రత్యేకత: ఫిజియలాజికల్ బ్యాలెన్సర్. స్టీరియో పెట్లకువుండే ఈ ప్రత్యేకత మూలంగా, వాల్యూం తగ్గించినా కూడా, తబలావంటి మందర నాదాలు కూడా స్ఫుటంగా, బాగుగా వినబడతాయి.

4 ప్రత్యేకత: బ్యాటరీ పొదుపు! ఇతర ట్రాన్సిస్టర్లతో పోల్చిచూస్తే, దీనిని హెచ్చు సమయం ఉపయోగించ వచ్చు. బ్యాటరీలను తక్కువసార్లు మార్చవలసి రావడం చేత, మామూలుగా ఉపయోగిస్తే, సాలీనా రూ. 25/- పొదుపు కలుగుతుంది.

5 ప్రత్యేకత: తక్కువ వోల్టేజిలో కూడా చక్కగా పనిచేస్తుంది. బలహీనమైన బ్యాటరీలతో కూడా దూరపు స్టేషన్‌లనుంచి స్ఫుటంగా, సరళంగా, చక్కని ధ్వని.



అంతేకాదు! ప్రతి ఫిలెట్టాతో ఈ 9 లాభదాయకమైన సౌకర్యాలు

6 ప్రత్యేకంగా రూపొందించిన చక్కగా పనిచేసే స్పీకరు.
7 పార్టు వేవ్‌కోసం, ప్రత్యేకమైన; ట్యూన్డ్, సాలిడ్, లాగిపోవేసిన లూప్ ఏరియల్.
8 మూడు కాయిల్లుగల హెచ్చు పౌనఃపుణ్యాల పెలెబోర్డ్.
9 చక్కగా ఫైన్ ట్యూనింగ్ చేయగల సౌకర్యం.
10 బలహీనమైన పార్టువేవ్ స్టేషన్లనుంచి కూడా, పూర్తిగా చక్కని ధ్వని.
11 స్వరాన్ని పెంచడానికీ, తగ్గించడానికీ 2 సౌకర్యాలు.
12 పెట్టెను అవలీలగా వాడేటందుగు పెద్దపెద్ద నాబ్స్‌గా
13 అతి సులభంగా, తక్షణ సర్వీసింగ్‌కోసం, 3 విభాగాల ఆసెంబ్లి.
14 స్ట్రీంలైన్డ్, ఇమిడికైన, నాణ్యమైన కాబినెట్!

ఫిలెట్టా కుటుంబానికి ఏ ఇతర 4 బాండ్ల ట్రాన్సిస్టర్‌కంటె ఉత్తమం.

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

మీకు సర్వశ్రేష్ఠమైన దాని నందించటమే మా ఆశయం. ఫిలిప్స్

CMPR-337/204 TBV

వ్యవసాయ కార్మికుల కోర్కెల సాధనకు సంఘటిత కృషి

కేంద్రమంత్రి రఘునాథరెడ్డి ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

పెనమలూరు, ఏప్రిల్ 5 : వ్యవసాయ కార్మికులు, సన్నకారు రైతులు తమ స్థితిగతులను మెరుగుపరచుకోడానికి సంఘటితంగా కృషి చేయాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడు ఇక్కడ ఉద్బోధించారు.

శ్రీ రఘునాథరెడ్డి ఇక్కడ జాతీయ కార్మిక సంస్థ అధ్యర్యాన ఏర్పాటయిన వ్యవసాయ కార్మికశిక్షణ శిబిరంలో ప్రసంగిస్తూ, ఆర్థిక వ్యత్యాసాల కారణంగా సామాజిక అసమానతలు గోచరిస్తున్నవని, ఈ అసమానతల తొలగింపుకు కుల మత బేధాలకు స్వస్తి చెప్పి సమయస్ఫూర్తిగా కృషి చేయాలని అన్నారు.

పారిశ్రామిక కార్మికుల కన్నా, వ్యవసాయ కార్మికుల సంఖ్యపదిరెట్లు! ఎక్కువ అని, కాని వ్యవసాయ కార్మికులలో సంఘటితశక్తి కొరవడడం వల్ల, వీరు తమ కోర్కెలను సాధించుకోలేక పోతున్నారని, ఏరి కోసం రూపొందించిన కనీస వేతనాల చట్టం అమలు కావడం లేదని మంత్రి పేర్కొన్నారు.

పశ్చిమ బెంగాలు కార్మిక శాఖ సహాయ మంత్రి శ్రీ భట్టాచార్య మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితిని మెరుగు పరచడానికి పశ్చిమ బెంగాల ప్రభుత్వం తీసుకున్న చర్యలను, వారికి కలుగ జేస్తున్న సదుపాయాలను గురించి వివరించారు. వ్యవసాయ కార్మికులవల్లనే ఉత్పత్తి పెంపొందుతున్నదని, కానివారికి మాత్రం కనీస వేతనాలు కూడా చెల్లింపబడటం లేదని, ఆయన పేర్కొంటూ, వారిని సంఘటిత పరచే ఉద్దేశ్యంతోనే యిటువంటి శిబిరాలు నిర్వహించ బడుతున్న వని అన్నారు. వ్యవసాయ కార్మికుల స్థితిగతులను మెరుగు పరచేందుకు, అన్ని రాజకీయ పక్షాల కార్మిక సంఘాలు కృషిచేయాలని ఆయన కోరారు. శ్రీ భట్టాచార్య బెంగాలీలో చేసిన ప్రసంగాన్ని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ కార్మికశాఖ ఉపకార్యదర్శి శ్రీ జె. వి. ఆర్. ప్రసాదరావు అనువదించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ నేనూపాల్ సభకు అధ్యక్షతవహించారు. న్యూఢిల్లీలోని జాతీయ కార్మిక సంస్థకు చెందిన శ్రీ శ్రీ వాత్సవ ఇక్కడ కార్మిక శిబిరంలో శిక్షణ పొందుతున్నవారు విషయాలను ఆకళింపు చేసుకోవడంలో చూపుతున్న ఆసక్తిని, వీరి చొరవను ప్రశంసించారు.

అంజయ్య సూచన

శాస్త్రీయపద్ధతులద్వారా వ్యవసాయోత్పత్తిని పెంపుదలకు కృషిచేయాలని ఈ విధంగా పని ఆచారంకొరత సమస్యను పరిష్కరించుకోవాలని కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య నిన్న ఇక్కడ సూచించారు.

కార్మిక శిబిరానికి ప్రారంభోత్సవం చేస్తూ, ఉత్పత్తి పెంపుదల కృషితోపాటు వ్యవసాయ కార్మికుల స్థితిగతులను కూడా మెరుగుపరచవలసి, వారికి కనీస వేతనాలను అమలుజరపాలని ఆయన కోరారు.

సర్కారుజిల్లాల్లో వ్యవసాయ కార్మికుల వేతనాలు కొంత బాగావున్నా, రాయలసీమ తెలంగాణాజిల్లాల్లో వారి పరిస్థితి అధ్వాన్నంగా వుందని, ప్రభుత్వం కనీస వేతనాల చట్టం చేసినా, ఆ వేతనాలు అమలుపరిచడం విచారకరమని ఆయన అన్నారు.

కార్మికులు, యజమానికి నిజాయితీ కాదని నిర్ణయంతోకూడిన పథకం ద్వారా అమలుకు కృషి చేస్తున్నట్లు, ఆయన తెలిపారు. జిల్లాకలెక్టరు శ్రీ నేనూగ పాల్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు శిక్షణ కేంద్రంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహింపబడుతున్నదని తెలుపుతూ, ఈ శిబిరం ఆశయాలను గురించి వివరించారు.

సైనిక వాహనాల డిపోలో 6 నెలల్లో 13 లక్షల పొదుపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: ఢిల్లీ సమీపంలో గల ఆర్మీ ఆర్డినెన్సుకోర్ప్స్‌వారి సెంట్రల్ వెహికిల్ డిపోలో గత ఆరు నెలలో రు. 13 లక్షల పొదుపు సాధించడం జరిగింది. కమాండెంటు నుండి, మెకానిక్‌వరకూ వీలయినంత ఎక్కువ పొదుపు చేయాలన్న పట్టుదల చూపి కృషిచేస్తే, రానున్న మాసాలలో ఇది మరింత పెరగగలదనడం నిస్సందేహం.

గతవారంలో ఈ డిపోను సందర్శించిన పత్రికా విలేఖరులతో డిపో కమాండెంటు మాట్లాడుతూ రెండు విధాలుగా ఈ పొదుపు సాధించడం జరిగిం దన్నారు. వివిధ రకాల సైనిక వాహనాలవి బాడీల నిర్మాణం, వనికి రావని నిర్ణయించిన వాహనాల నుంచి వనికి వచ్చే విడిభాగాలను వీలయినన్ని సేకరించడం ప్రారంభించిందని తెలియ చేశారు. ఈ డి లో వెంకు నగటున 70, 80 బాడీలను నిర్మిస్తారు.

అయితే ఈ డిపో ఒక ఇబ్బందిని ఎదుర్కొంటోంది. ఇందులో సరఫరాలు, అమ్మకాల డైరెక్టరేట్ జనరల్ వేలం వేయాల్సిన పనికిరాని వాహనాలు వేలాది నిల్వ ఉన్నందున అంతా ఇరుకుగా ఉంటోంది. ఇవి త్వరగా వదిలించుకోవడం వల్ల లక్షల రూపాయలు ఆందులో వినియోగానికి రాకుండా ఉండిపోతాయి.

ఇలాంటి వాటిలో చాల వాహనాలు 1971 పాకిస్తాన్ యుద్ధంలో అమెరికన్ జీపులు. ఇవన్నీ పశ్చిమరంగంలో పట్టుబడ్డాయి. 1948 హైదరాబాదుపై పోలీసుచర్యలో పట్టుబడ్డ అమెరికన్ స్టేషన్ వాగన్ ఒకటి. అది హైదరాబాదు సేనాధిపతి జనరల్ ఎల్‌డ్రూస్‌ది.

పత్రికా విలేఖరులు సెంట్రల్ ఆర్డినెన్సు డిపోను కూడా చూశారు. వాలుగు వేలమంది సివిలియన్లు ఇక్కడ పని చేస్తున్నారు. దీని సమస్యలు మరో విధమైనవి, అన్ని రకాల వాహనాలకు అవసరమైన ఇక్కడ అన్ని రకాలు నిల్వ ఉంటాయి. ఈ డిపో పని పొదుపుకు ప్రాధాన్యం పెంచేందుకు, ఇతర డిపోలకు త్వరగా సరఫరాలు అందించేందుకు పని అంతా టివీ కంప్యూటర్‌ల ద్వారా నడిపించే యత్నం ఇక్కడ జరుగుతున్నది. చిన్న ప్రభుత్వరంగం సంస్థ ఈ కంప్యూటర్ పరికరాలను సరఫరా చేయనున్నది.

మొరార్జీ నిర్ణయం పట్ల ఖడీల్కార్ ఆశ్చర్యం

పూనా, ఏప్రిల్ 6: గుజరాత్‌లో త్వరగా ఎన్నికలు జరిపించాలన్న కోర్కెకు మద్దతుగా నిరవధిక నిరాహారదీక్ష బూనాలన్న శ్రీమొరార్జీ దేశాయ్ నిర్ణయంపట్ల కేంద్ర సరఫరాల పునరావాస మంత్రి శ్రీ ఆర్. కె. ఖడీల్కార్ తమ ఆశ్చర్యం వెల్లడించారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ ఖడీల్కార్ తాము శ్రీ దేశాయ్ నిజాయితీని సంశయించడంలేదని, అయినప్పటికీ దీర్ఘకాలం పరిపాలనానుభవం గల వ్యక్తి ఇట్టి చర్యకు దిగడం ప్రమాదకరమని చెప్పక తప్పదన్నారు. దోషయాంగమంత్రి వరకాలం ఆగిపోగానే గుజరాత్‌లో ఎన్నికలు జరుగగలవని ఇచ్చినప్పటికీ పోయిని గురించి ప్రస్తావిస్తూ రాజ్యాంగ లక్ష్యాలంగల రాజకీయ వ్యవస్థలో ఏ పాలక వర్గమూ కూడా నితిమీరి లేదా దవర్జన్యపూరితమయిన పద్ధతులకు లోనగిన్నట్లయితే తన విధులను నిర్వర్తించజాలదని సూచించారు.

శ్రీ జయప్రకాశ్ ఉద్యమం క్రమంగా తన ప్రభావాన్ని ఉధృతాన్ని పెంచుకుంటోందని తమ అభిప్రాయం వెల్లడించారు.

దేశంలో ఉప్పు ఉత్పత్తి వివరం

న్యూఢిల్లీ ఏప్రిల్ 5. భారత ప్రభుత్వం, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న సాంభార్ ఉప్పుసంస్థ 1973—74లో 1, 84, 196 టన్నుల ఉప్పును ఉత్పత్తి చేసి, అమ్మటం ద్వారా రూ. 84 లక్షల 37 వేల ఆదాయాన్ని గడించింది. 72—73లో ఈ సంస్థ ఉత్పత్తి 1, 89, 615 టన్నులు కాగా, ఆదాయం రూ. 79 లక్షల 76 వేలు. 1973—74లో ఆదాయం బాగా ఉన్నప్పటికీ లాభం మాత్రం రూ. 30 లక్షల 82 వేలు మాత్రమే. అంతకు ముందు సంవత్సరంలో సంస్థకు రూ. 34 లక్షల 9 వేల లాభం వచ్చింది. 1974 జూన్‌లో సంభవించిన వరదలు వరదలు రావటమే లాభం తగ్గినట్టానికి కారణం ఈ కారణాలవల్ల రూ. 5 లక్షల 54 వేలు వేలు విలువగల ఉప్పును నష్టపోవటం జరిగింది.

సంస్థ కార్యక్రమాలను క్రమంగా విస్తృతం చేసే పథకం అమలు జరుగుతున్నది. సోడియం సల్ఫేట్‌ను ఉత్పత్తి చేసే కర్మాగారం పని ప్రారంభించింది. ప్రస్తుతం రోజుకు 2 టన్నుల పొటాషం కలిగిన కర్మాగారం ఉత్పత్తిని క్రమంగా రోజుకు 20 టన్నులకు పెంచే ప్రతిపాదన ఉంది. సాంభార్, సరస్సువద్ద సోడియం సల్ఫేట్‌ను ఉత్పత్తి చేసేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టును భారత ప్రభుత్వం ఆమోదించింది. రూ.2 కోట్లు ఖర్చు అయ్యే ఈ ప్రాజెక్టు వల్ల రోజుకు 40 టన్నుల ఉత్పత్తి జరుగుతుందని అంచనా.

అరబ్-ఇస్రాయెల్ శాంతి సమావేశానికి భారత్‌కు ఆహ్వానం

కైరో, ఏప్రిల్ 6 : జనీవాలోజరిగే అరబ్ — ఇస్రాయెల్ శాంతి సమావేశంలో పాల్గొనవలసిందిగా కోరుతూ ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్ సాదత్ భారతప్రధాని శ్రీమతి గాంధీకి, బ్రిటిష్ ప్రధాని శ్రీ విల్సన్‌కు, ఫ్రాన్సు యుగోస్లావియా అధ్యక్షులకు సందేశాలంపినట్లు ప్రభుత్వవర్గాలవారు చెప్పారు.

కనీసము తటస్థ దేశము ఒక్కటైనా యీ శాంతి సమావేశంలో పాల్గొనాలని ఈజిప్టు వాంఛిస్తున్నదని విదేశాంగ మంత్రి శ్రీ ఫాహి చెప్పారు.

ఉస్మానియా బి.ఇ.పరీక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 6: ఉస్మానియా విశ్వవిద్యాలయం బి. ఇ. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం పరీక్షలు మే 7 వ తేదీన ప్రారంభం అవుతాయి.

వరంగల్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఎన్నికలు

వరంగల్, ఏప్రిల్ 4: వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి పట్టభద్రులకు ప్రాతినిధ్యంగల నాల్గు స్థానాలకు శ్రీయుతులు రామిని మృత్యుంజయలింగం, భూపతి క్షిప్త మూర్తి, పరిమళ సర్వయ్య, గోపికిషన్ లాహోటీ గార్లు అధిక వోట్లతో ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణాధికారి శ్రీ టి భూమరాజు ప్రకటించారు.

గడిచిన ఆనేక సంవత్సరాలుగా ఈస్థానాలు నిశ్శబ్దంగా భర్తీ అవుతూ వస్తుండగా ఈసారి పట్టభద్రులు రెండు వర్గాలుగా చీలి పోలు వోటేశారు. బుధవారం (2.4.75)న పోలింగ్ జరిగినది. వోట్లు ఈ క్రిందివిధంగా వచ్చినవి.

సర్వశ్రీ భూపతి క్షిప్త మూర్తి: 464, రామిని మృత్యుంజయలింగం: 438, పరిమళ సర్వయ్య: 289, గోపికిషన్ లాహోటీ: 283, పార్థ యూశ్వరయ్య: 275, సై. కదుకయ్య: 257, దేవాబధుసూదన్: 140, కోడం కొమురయ్య: 101, బుగులయ్య: 102, ఇంద్రారెడి -68, కేదారి: 7. (స్వ. వి.)

భద్రాచలం ఎస్. జి. ఓల సభ

భద్రాచలం, ఏప్రిల్ 5: ఆంధ్రప్రదేశ్ ఎస్. జి. వో. ల సంఘం భద్రాచలంశాఖ అధ్యక్షుడు శ్రీ కె. అరికెపూడి నుల అధ్యక్షతన మార్చి 27న భద్రాచలంలో బహిరంగ సభ జరిగింది. కార్యదర్శి శ్రీ వి. వి. ఎస్. చలపతి శర్మ స్వాగత వచనాలు పల్కారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామాభివృద్ధి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ఆనంతరాములు ఏ. పి. ఎస్. జి. ఒ. ల సంఘాధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణ రావును, తెలంగాణా ఎస్. జి. వి. ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ఆమోస్‌ను తిరిగి ఉద్యోగంలో చేర్చుకున్నందుకు ముఖ్యమంత్రికృతజ్ఞతాభివందనాలు తెల్పారు. భద్రాచలంలో మామూలు డిగ్రీ కళాశాలను ప్రారంభించాలని, ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే ఉద్యోగులందరికీ అద్దె లేకుండా ఇళ్లు ఇవ్వాలని ఆయన కోరారు.

ఏ. పి. ఎస్. జి. ఒ. ల సంఘం గౌరవ అధ్యక్షుడు శ్రీ ఏ. శ్రీరాములు ఎం. ఎల్. ఏ. శ్రీ ఐ. బి. రామకృష్ణ రావు, తదితర ఎస్.జి.వో.ల నాయకులు ఉద్యోగుల సమస్యలను గురించి మాట్లాడారు.

కార్యదర్శి వందన సమర్పణ చేశారు.

అమెరికాచే అణ్వస్త్ర పరీక్ష

వాషింగ్టన్, ఏప్రిల్ 6: అమెరికా నేడు మూడుగంటల 20 కిలో టన్నుల శక్తిగల అణ్వస్త్ర పాటవ పరీక్షను నిర్వహించింది.

నెవాడా పరీక్షా మైదానంలో యీ పరీక్షను జరిపినట్లు యిక్కడ ప్రకటించబడింది.

జి. ఎస్. టి. యు. సి. సమావేశాలవార్తలు అబద్ధం

హైదరాబాదు, ఏప్రిల్ 5 ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. సమావేశాలు నారాయణపేట్‌లో జరుగుతాయని ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలు ఏవో దురుద్దేశంతో ప్రకటించినవి ఆ సంస్థ కార్యాలయ కార్యదర్శి టి. జగన్ ఒక పత్రికా ప్రకటనలో తెలియ చేశారు.

ఆటువంటి సమావేశం ఏదీ ఐ. ఎన్. టి. యు. సి. నిర్వహించేదీ ఉండబోదని, మంత్రులు మరికొందరు ప్రముఖుల పేర్లతో ఈ సమావేశం జరుగుతుందని అనుబంధ సంఘాలు ప్రతినిధులుగా రావలసినవారు మోసపోరాదని ఈ ప్రకటనలో తెలియ చేయబడింది. ఇలాంటి సంఘ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించి ఐ. ఎన్. టి. యు. సి. ఐక్యతకు భంగం కలిగించరాదని అనుబంధ సంఘాలకు మంత్రులకు విన్నవించారు.

కంట్రోలు విధించని వస్తువుల ధరలపై అదుపు: పయి వివరణ

ఉడుపి, ఏప్రిల్ 6: ప్రయివేటు రంగం పరిశ్రమల ఉత్పత్తుల ధరలు అక్రమంగా పెరుగుతూ, తగ్గే సూచనలు కనిపించని పక్షంలో వాటి ధరలపై కంట్రోలు లేక పోయినా, ఏదో ఒక విధమైన అదుపు ప్రభుత్వం విధించగలదని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పయి నిన్న ఇక్కడ హెచ్చరించారు.

స్టీల్స్, ట్రాక్టర్ల పరిశ్రమలు తమ ఉత్పత్తుల ధరలు పెంచిన విషయం గుర్తించామని, అక్రమంగా ఈ ధరలు పెరిగినట్లు భావిస్తే ప్రభుత్వం ఆ తేదీను తిరిగి ఇప్పించమని ఉత్తరువు చేయగలదని ఆయన చెప్పారు.

ప్రభుత్వరంగం సంస్థ హిందూస్థాన్ ఫోటో ఫిల్ము కర్మాగారం కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ హెచ్చరిక చేశారు. ప్రభుత్వరంగం పరిశ్రమలు కూడా తమ ఉత్పత్తుల ధరలు తగ్గించే యత్నాలు ప్రారంభించాలని ఆయన కోరారు. ఇందుకు వ్యవసాయోత్పత్తుల ధరలు తగ్గడం కోసం వారు చేపడుతున్న కృషి ఉపకరించగలదని తెలియచేశారు. అన్ని వైపుల నుంచీ ధరలను తగ్గించేందుకు కృషి సమంగా జరగాల్సి ఉందన్నారు.

ఈ పరిశ్రమలు కనీసం 10 శాతం డివిడెండు ప్రకటించాలని తాము ఆశిస్తున్నప్పటికీ, అధిక ధరలు పెంచడం ద్వారా జరగరాదన్నారు. ఇటు ప్రభుత్వరంగము, అటు ప్రయివేటు రంగం కూడా తమ ఖర్చులు ఎంత సమంజసమయినవో ఆలోచించి, అనవసర వ్యయాన్ని వినియోగదారుల మీద రుద్దకుండా చూడాలన్నారు.

దేశంలో తయారయ్యే ఏ వస్తువు ధరదానిని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటే చెల్లించే ధరకు మించకుండా చూడాలన్నారు శ్రీ పయి. ప్రభుత్వరంగ పరిశ్రమల మండలి వాటి ఉత్పత్తుల ధర 10 శాతం అధికంగా నిర్ణయించేందుకు అంగీకరించిన, ఈ రాయితీని కేంద్రం వినియోగించుకోవలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వరంగం పరిశ్రమలు పనిచేసే తీరు పరిశీలించేందుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించగలదని ఆయన అన్నారు. ఉభయరంగాల పరిశ్రమలు తమ పూర్తి ఉత్పత్తి శక్తిని వినియోగించాలని, హార్డ్ కాపీగు వడ్డీతులను మరింత మెరుగుపరచాలని కోరారు.

హిందూస్థాన్ ఫోటో ఫిల్ము కర్మాగారంలో రంగు ఫిల్ముల ఉత్పత్తి ప్రారంభించే అవకాశం లేదని ఆయన అన్నారు.

మహిళలకు మహిళా న్యాయవాదుల ఉచిత సేవ

హైదరాబాద్, ఏప్రిల్ 6: రాష్ట్రంలోని పేద మహిళలకు కోర్టు వ్యవహారాలలో ఉచితంగా సహాయపడాలని మహిళా న్యాయవాదులు నిర్ణయించారు.

మహిళా న్యాయవాదుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ విభాగం సర్వ సభ్య సమావేశం హైకోర్టు ఆవరణలో జరిగినప్పుడు ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈ విధంగా సహాయం కావలసిన మహిళలు ఈ సమాఖ్య ఆంధ్రప్రదేశ్ విభాగం గౌరవ కార్యదర్శి శ్రీమతి వి. లక్ష్మీదేవి, 3.3.13:2 కాచిగూడా, హైదరాబాదునందు సంప్రదించవచ్చును.

నగర వార్తలు

జంట నగరాలలో సంచార తపాలా కార్యాలయం

హైదరాబాద్, ఏప్రిల్ 5 : జంటనగరాలలో 14వ తేదీనుంచి సంచార తపాలా కార్యాలయం ఏర్పాటు చేసిన మోటారు వాహనం ఈ క్రింది ప్రదేశాలలో పనిచేయనుంది.

నారాయణగూడాలో సాయంత్రం 2—25 నుంచి 2—40 వరకు, గాంధి వైద్యకళాశాల దగ్గర 2—50నుంచి 3—05 వరకు, సికింద్రాబాద్‌లోని మహాత్మాగాంధి రోడ్‌లో 3—20 నుంచి 3—50 వరకు, రాష్ట్ర పతి రోడ్‌లో సాయంత్రం 4 నుంచి 4—30 వరకు, మలక్‌పేట కాలనీలో 5 నుంచి 6—05 వరకు, సుల్తాన్ బజార్‌లో 6—20 నుంచి 6—50 వరకు, ఆప్జల్ గంజిలో రాత్రి 7 నుంచి 7—20 వరకు, చార్మినార్ దగ్గర 7—30 నుంచి 8—05 వరకు ఉస్మాన్ గంజిలో 8—20 నుంచి 8—50 వరకు.

కాచిగుడా మసీదులో మెడ్డు సమస్య

కాచిగుడా క్రాస్‌రోడ్డు మసీదు యాజమాన్య సంఘం 15 వ తేదీ లోగా శ్రీ జిలానీ మసీదు ఆవరణలో అనుమతి లేకుండా నిర్మించిన మెడ్డు తొలగించకపోతే ఆందోళన ప్రారంభించాలని తీర్మానించుకున్నారు.

పక్షం రోజులక్రితం ఈ విషయమై ఒక ప్రతినిధివర్గం కార్పొరేషన్ ప్రత్యేకాధికారిని కలిసి ఈ విషయమై ఒక విజ్ఞప్తి సమర్పించిన సంగతి తెలిసినదే.

హిందీ మహావిద్యాలయం

హిందీ మహా విద్యాలయం వార్షికోత్సవం నిన్న జరిగింది. నిజాంకాలేజి ప్రిన్సిపాల్ డా. సి. జి. పురాణిక్ ముఖ్య అతిథిగా ఇందులో పాల్గొన్నారు. వార్షిక నివేదికను విద్యార్థి సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ జుగల్ కిశోర్ చదివారు.

లారీడ్రయివర్ల సమావేశం

లారీ డ్రయివర్లు, క్లీనర్ల సంఘం సర్వ సభ్య సమావేశం నిన్న శ్రీ డి. వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారు కార్యనిర్వాహులుగా ఎన్నికైనారు. అధ్యక్షులు: మహమ్మద్ హుసేన్. ఉపాధ్యక్షులు: శ్రీ కె. వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీ షహీరుద్దీన్, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. ఏ. నదీమ్, నిర్వహణ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ కోశాధికారి శ్రీ జి. కృష్ణ.

పరీక్ష తప్పిన విద్యార్థులసభ

బి. ఏ., బి. కాం. రెండవ పార్టు తప్పిన విద్యార్థుల సభ ఏడవ తేదీ సాయంత్రం 6గంటలకు మొజాంజాహి మార్కెట్ బాల్కనీస్ క్వార్టర్‌లో జరుగనున్నది.

కరీంనగర్‌లో అంబేద్కర్ జయంతి

కరీంనగర్, ఏప్రిల్ 6: డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14వ ఇక్కడ జరుగనున్నది. రవాణా, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జె. చొక్కారావు సభలను ప్రారంభిస్తారు. రెవెన్యూ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షత వహిస్తారు. సమావేశం మునిసిపల్ టవున్ హాల్లో సాయంత్రం 6 గంటలకు జరుగుతుంది.

ఎం. ఎ; ఎం. ఎస్‌సి. పరీక్షల తేదీలు

హైదరాబాదు, ఏప్రిల్ 5: ఉస్మానియా యూనివర్శిటీ ఎం. ఎ, ఎం.ఎస్. సి.,(గణితం మరియు అప్లయిడ్ గణితం—ఫైనల్) పరీక్షలు వచ్చే నెల 9వ తేదీన సుల్తాన్ బజారులోని మహిళా కళాశాలలో ప్రారంభమవుతాయి.

బీచీనగర్—నడికుడి ప్రాజెక్టు, రైల్వేబోర్డు అధ్యక్షుని తనిఖీ

సికింద్రాబాద్, ఏప్రిల్ 6: రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం ఎస్. జేరీ నిన్న బీబీనగర్—నడికుడి కొత్త బ్రాడ్‌గేజ్ ప్రాజెక్టు ప్రతిపాదనలను పరిశీలించారు.

చిత్ర విచిత్రం

ఇతడి అంతస్తును అధికం చేసిన చిత్రం

గతవేడు నాలుగు హిట్ చిత్రాల కథనాయకుడుగా నిలబడిన కృష్ణంరాజుకు ఈవేడు మన విజయాన్ని తెచ్చిపెట్టింది "పుట్టింటి గౌరవం" చిత్రం.

విడుదలకు మరుదినం చిత్రం ఎలాఉందో చూద్దామని వెళ్లారు వెళ్లారు. నేలమంచి పైన్నుండి చిత్రాన్ని ఉత్సాహంగాచూశారు. ఎవ్వరూ పాట వినిపించినప్పుడు, తెరలేదు పరిగడా బాగా ఎంజాయ్ చేశారు.

"వాణి, నారాణి" పాటను కృష్ణంరాజు పాడినప్పుడు, హర్షధ్వనులు మిన్నుముట్టాయి. పతాక సన్నివేశంలో కృష్ణంరాజు సిస్టర్ అందుకుని, వీర విహారం చేసిన ఘట్టానికి ప్రేక్షకులు చప్పట్లుకొట్టారు. భారతిని వదిలివెళ్లే ఘట్టంలో, సూర్యకాంతంను ప్రవేశపెడ్డ దృశ్యంలో, రావుగోపాలరావుకు అంగీకారం తెలిపిన సన్నివేశంలో, శుభము వోదార్చిన సమయంలో కృష్ణంరాజు నటనకు అప్లాస్ వచ్చిన నిజాన్ని కళ్లారా చూశాను.

నే సేకరించిన అభిప్రాయాన్ని బట్టి, కృష్ణంరాజుగారి ఉత్సవ నటన "పుట్టింటి గౌరవం" విజయానికి చాలావరకు దోహదం చేస్తుంది. కథకుడు సుబ్బరాజు అభినందనీయుడు.

భారత్‌కు కెన్యా విజ్ఞప్తి

నైరోబీ, ఏప్రిల్ 6: తన టీటివర్గాను అత్యంత ప్రయోజనకరంగా వినియోగించుకునేందుకు సాంకేతిక సహాయం చేయవలసిందిగా భారత్‌ను కెన్యా కోరింది.

కెన్యాకు 10 మంది ఇంజనీర్లు, 18 మంది టెక్నికల్ అసిస్టెంట్లు అవసరమని టీటివర్గ అభివృద్ధిశాఖ మంత్రి చెప్పారు.

అమ్మకము

భారీ పరిమాణమునందున్న కోళ్ల యెఱువు వెంటనే సరసమైన రేటునకు అమ్మకము పక్షి సిద్ధముగా నున్నది. ఫోన్: 41206. వివరములకు వ్రాయండి : లక్ష్మీ నారాయణ్, 'హైవే ఫార్మ్స్', 877, తిలక్ రోడ్, హైదరాబాద్—1. ఆంధ్రప్రదేశ్.

ప్రకటన

శ్రీ విజయ బాలాంజిక మూవీస్‌వారు నిర్మించ తెలుగుచిత్రమునకు నటులు, నటీమణులు, బాలబాలికలు కావలెను. వివరములు తెలుసుకొనుటకు 28పైసా స్టాంపుతోరిప్లై కవరు క్రింది వీరునామాకువ్రాయవలెను. మీ అడ్రస్, మా అడ్రస్ అంగ్లంలో (వాయువలెను. నిర్మాత ఎస్. గణపతి, శ్రీవిజయబాలాంజికమూవీస్, నం. 8 కరీనగర్ స్ట్రీట్, మద్రాసు. 600026.

జ్యోతిషము

అణు అస్ట్రలాజికల్ బ్యూరో 14వ నెంబరు చర్చిరోడ్, IIలేన్ మద్రాసు—600004, ఫోన్ : 77360. (కచ్చేరి రోడ్డు పోలీస్ క్వార్టర్సుకు ఎదురుగా వున్న రోడ్డు రోసరి చర్చి రోడ్డు. అందులో ఎడమవైపు మూడవనందు)

మీపూర్తి జీవిత చార్టును, జీవితంలో వివిధ అంశాలను గురించి, మీ జాతకాన్ని బట్టి తెలియజేయబడును. స్వయంగా లేక పోస్టుద్వారా భవిష్యత్ జోస్యాన్నిగూర్చి మా అమూల్యమైన సహాయనలు తెలుసుకోండిమూడు సాధారణ ప్రశ్నలకు రు. 5 లు. ఇతర రుసుములు వివరములకు 0.25 పైసా స్టాంపు లుంగల కవరును ఆశతర్చుండి. వి.పీ.పి. లేదు.

విలువు జయగాక్షి

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేచనముతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? త్వరగా దురదగా వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే త్రీవ్రమైన పరిస్థితులకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిసరి కావుంది. సకాలంలో హెడన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్యులందరూ శిఫారసు చేస్తున్నారు. హెడన్‌సా త్వరగా గుణాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడన్‌సాలో ఉండే అమోఘమైన మందులు సామర్థ్యంగా గుణాన్ని కలిగించి రక్త శంకలను ముకుళింపజేసి ఆరోగ్యకరమైన టిస్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి! మూలశంకలకు సకాలంలో హెడన్‌సా చికిత్స చేసుకుంటే మున్ముందు శస్త్ర చికిత్స అవసర ముండదు!

హెడన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

డాక్టర్ కథలు

స్త్రీ-శిశు సంక్షేమ కేంద్రాలు-2

గత వారంలో స్త్రీ— శిశు సంక్షేమ కేంద్రాల ఏర్పాటును గురించి, వీరికి వైద్య సహాయం ఎందుకు చాలా ముఖ్యమ సరమో తెలియజేశాను.

ఈ వారం, ఈ సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరంగా తెలుసుకుందాము.

శ్రీ సంక్షేమ కార్యక్రమం

స్త్రీలకు పైన చెప్పిన కేంద్రాల ద్వారా అందించే సహాయాలు, గర్భిణిగా ఉన్న కాలంలోను, ప్రసవ సమయంలోను, ప్రసవానంతరం కొన్ని నెలలపాటు, తర్వాత కాలంలో కుటుంబ నియంత్రణ గురించి బోధ పరచడానికి— ఆ మార్గాలు చేపట్టినవారికి, ముందు— ముందు ఈ విధానాలు అవలంబించే వారికి— పరిమితమై ఉన్నాయి.

పైన వ్రాసిన విషయాలను నిశితంగా పరిశీలిస్తే, దాదాపు ప్రతి స్త్రీకి ఈ కేంద్రాల అవసరము ఉన్నట్లే కనబడుతున్నది కదా! అంటే ద్వారా తెలుసుకోవాలంటే 15వ సం. నుండి 40వ సం. వయస్సు లోపున ఉన్న స్త్రీల సంఖ్య దాదాపు 10 కోట్లు అవుతుంది.

(9,96,66,00— 1971— జనాభా లెక్కల ప్రకారం) ఇంకా వివరంగా చెప్పాలంటే—ఈ సహాయ సహకారాలు ఎక్కువగా పొందవలసినవారు — వివాహమయి, పిల్లలను కనగలిగిన వయస్సు కలవారు అని తేలుతుంది.

అయితే ఈ వయస్సు (15—40) లో ఉన్నవారందరూ వివాహితులై ఉండరు కదా! అంటే కొందరు వైధవ్యంవల్ల, కొందరు వివాహం చేసుకోకపోవటంవలన, మరికొందరు విడిపోయినందువల్ల—వివాహితుల సంఖ్యలో చేర్చబడకూడదు. ఈ పద్ధతి ప్రకారం మనదేశంలో 1971వ సం. లో 15 నుంచి 19, 20—24, 25—29, 30—34, 35—39 సం. ల వయస్సు గలవారు ఈ క్రింద వివరించిన పరుసక్రమములో, ఆ వయస్సులో ఉన్న మొత్తం స్త్రీలలోని శాతం వివాహితులు. —70.1, 92.6, 94.4, 91.7, 87.5 దీనిని బట్టి 25వ సం. నుంచి 29 సం. ల లోపల అంటే క్లుప్తంగా 29 స

ఉచిత బహుమతి

మీరు రు. 75 లు విలువగల ఎవర్ సిల్వర్ పాత్రసామగ్రిని మరియు ఫ్యాన్సీ వస్తువులను పూర్తి గ్యారంటీతో పోస్టుద్వారా రు. 9 లకే పొంద వచ్చును. మొదటి మూడు రు. 9 లకు ఉచిత బహుమతి కూపను. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాస్తూ వెంటనే మాకు వ్రాయండి.

SHANTHI FANCY CORPORATION
No. 1, K. J. Street,
KUMBAKONAM-612001.

శ్రీ రాఘవేంద్ర నూతన మూల్యాంకన పాఠ్యప్రణాళికలు

Unit Plan & Lesson Plan for all Subjects & all lessons

1.వ. తరగతి: 6—00, 2.వ. తరగతి: 6—00, 3.వ. తరగతి: 8—00, 4.వ. తరగతి: 10—00 5.వ. తరగతి: తెలుగు : 2—50

సాంవత్సరిక పాఠ్యప్రణాళికములు, వెలవారిపాఠ్యప్రణాళికములు. 1వ. తరగతి:3—00, 2వతరగతి: 3—00, 3వ తరగతి: 3—00, 4వ తరగతి: 3—00 5వతరగతి: 3—00., 6వతరగతి:3—50, 7వ తరగతి:3—50. శ్రీ రాఘవేంద్ర వాచకము: మొదటి తరగతి: 0—85, రెండవ తరగతి: 1—00, ఆంగ్లో — తెలుగు ప్రైమర్: 0—60., హిందీ—తెలుగు ప్రైమర్ 1—10, శ్రీ రాఘవేంద్ర ఇంగ్లీషు—ఇంగ్లీషు—తెలుగు మిడియమ్ డిక్షనరీ 20—00

Shop: 76052 **శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్** Res: 76617

మెయిన్ బజారు — విజయవాడ—1.

మరణం



వాత మ్ము డు

బిక్కిన తిమ్మయ్య B. A.

అసిస్టెంట్ కేన్ సూపరింటెండెంట్, (శ్రీ సర్వారాయుడుగార్ల లిమిటెడ్, వెల్మూరు)

3—4—1975వ తేదీ గురువారం స్వర్గస్థులైనారని తెల్పుటకు చింతించుచున్నాము.

పెద్దకర్మ 13—4—1975ఆదివారము వెల్మూరు గ్రామములో జరుపబడును.

బిక్కిన వెంకటరత్నం, బిక్కిన అమ్మన్న, బిక్కిన లక్ష్మీపతి (తిదరులు)
కృష్ణవేణి (భార్య) జేబీరామకృష్ణవేణి, రమాదేవి, శ్రీదేవి (కుమార్తెలు),
మహేంద్రగంగాధరస్వామిజీ (కుమారుడు),
దేవర్ల సత్యవతి (వెళ్లెలు) మద్దుకూరి సుబ్బారావు (బావమరిది).

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెలిగ్రాములు: "మూవర్ పేస్" ఫోన్: 318

సూపరింటెండింగు యింజనీరువారి కార్యాలయము,
రహదార్లు మరియు భవనముల శాఖ,
కడప సర్కిల్, కడప.

టెండరు నోటీసు నెం. 8-D4-74-75 తేదీ20-3-75

1. సీలువేసిన టెండర్లు లంపమ్ కాంట్రాక్టు పద్ధతిన రిజిస్టర్డు కాబడిన సివిల్ కాంట్రాక్టర్ల పద్ధతినుండి ఈ దిగువ కనపరచబడిన పనులకుగాను క్రింద కనపరచబడిన రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి రహదార్లు మరియు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారిచే కడపలోయున్నవారి ఆఫీసులో 30—4—75 తేది సాయంత్రము 3—00 గంటలవరకు తీసుకొనబడును.

టెండరు ఆదేరోజు సాయంత్రము 3 గంటల 30 నిమిషములకు రహదార్లు, భవనముల సూపరింటెండింగు ఇంజనీరుగాని, వారిచే నియమితులైన టెండరు తెరువబడును.

3. ధరావత్తు లేక గాని, అలస్యముగాగాని వచ్చిన టెండరు తిరస్కరింపబడును. ధరావత్తు పైకము నగదు రూపేణ ట్రెజరీ ద్వారా స్టేట్‌బ్యాంకులో "K. Deposits and advances (a) Deposits not bearing interest major head 843- Civil Deposits (a) Revenue deposits (c) Security deposits" భాతాక్రింద అందుకు సంబంధించిన రహదార్లు, భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, భాతాకు వచ్చునట్లు కట్టిన చలానాను టెండరుకు జతపరచవలయును. ధరావత్తు, నోట్లు చెక్కు రూపములోగాని, డిపాజిట్ రూపములోగాని, తక్కువ మొత్తము డిపాజిట్లుగాని టెండర్లతో జతపరచబడిన తిరస్కరించబడును.

4. టెండర్లు వారి రేట్లు అంకెలలోను, అక్షరములలోను వ్రాయవలెను. (పతి పాటము మొత్తము కనపరచవలెను.

5. ఆదాయపు పన్ను సర్టిఫికెట్లు టెండరుకు జతపరచవలెను. టెండరు ఫారముల కొరకు, ధరఖాస్తులు 19—4—75 తేది వరకు తీసుకొనబడును. అట్టి దరఖాస్తులకు టెండరు ఫారములు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు, కడప వారి ఆఫీసులో 23—4—75 వ తేది నుండి 26—4—75 వ తేది వరకు పని చేయు కాలములో దరఖాస్తుదారులు స్వయముగా వచ్చి పొందవచ్చును. పై కనపరచిన ఫారము ఇరితుమొత్తము "882 - Cash Remittances. P.W. III-O. R. Remittances" పద్దుకు లోబడ్డ భవనముల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి భాతాకు జమకట్టిన చలానా టెండరు ఫారముల దరఖాస్తుకు తప్పక జతపరచవలెను. లేనియెడల టెండరు ఫారములు ఇవ్వబడవు. ఏ కారణము చేతగాని ఒక టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని తిరస్కరించుటకు రహదార్లు భవనముల సూపరింటెండింగు ఇంజనీరు హక్కు కలిగియుండును. టెండరు ఫారములు ఎట్టి పరిస్థితులలోను పోస్టు ద్వారా పంపబడవు.

3 వ కాలములో కనపరచిన ధరావత్తు సొమ్ములు 2½ శాతము బ్యాంకు గ్యారంటీ లుచ్చి, మిగిలిన మొత్తమునకు చలానాగాని, క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్టు గాని జతపరచిన అంగీకరించబడును.

పనుల నెం.	పని పేరు.	ధరావత్తు సొమ్ము. చలానా గాని క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్టు, రూపములో	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు భాతాకు కట్టవలసిన	టెండరు ఫారము ఖరీదు ప్లస్ వ్యాపారపు పన్ను	కాంట్రాక్టు కాలము.	అర్హత గల రిజిస్టర్డ్ కాంట్రాక్టరు
1	2	3	4	5	6	7
1.	కడపజిల్లా క్రొత్తకోర్టు భవనము నందు అదనపు భవనముల నిర్మాణము జిల్లాకోర్టు భవనము మొదటి అంతస్తు పై రెండు కోర్టు హాలులు చేంబరు గదులతో సహనిర్మాణము.	రు. 4000	కడప	రు. 104.25	12 నెలలు	తి వ క్లాసు ఆపైన
2.	చిత్తూరు — అరగొండ రోడ్డు కి. మీ 4/0 నుండి 8/0 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	5000	చిత్తూరు	52.13	9 నెలలు	డిటో.

(సం) హెచ్. రాఘవేంద్రరావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
రహదార్లు మరియు భవనముల శాఖ,
కడప సర్కిల్, కడప.

DIPR&T No. 433-Advt-75

దౌర్జన్య ధోరణి వ్యాప్తి నిరోధానికి కృషి

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన: గవర్నర్ల బాధ్యతలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: దేశం నేడెదుర్కొంటున్న దౌర్జన్య ధోరణి వ్యాప్తిని అదుపు చేసేందుకు వీలయిన ప్రయత్నాలన్నీ గావించవలసి దేశీయాంగమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సూచించారు. నిన్న నిక్కడ గవర్నర్ల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు దళానికి కీలకమయిన పాత్ర కలదని చెప్పారు. వివిధ రాష్ట్రాలలో కాన్స్టబుల్ స్థాయి సమస్యలను శ్రద్ధగా గమనించాలని కోరారు.

"పోలీసు బలగం అధునీకరణకు రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారంగా నిధులు సమకూరుస్తాయని ఆశిస్తున్నాను. ఈ సొమ్ము వరద అవసరాలకు మళ్లించబడకుండా గవర్నర్లు శ్రద్ధవహించాలి. ఆయుధాల చట్టం సమర్థవంతంగా అమలు జరిగేటట్లు కూడా చూడాలి. అప్రమత్త అక్రమ ఆయుధాల స్వాధీనం సాధ్యపడుతుంది."

"గిరిజన సంక్షేమం పట్ల మరింతగా శ్రద్ధ వహిస్తూ సంబంధం పెట్టుకోవలసిన బాధ్యత గవర్నర్లపై వున్నది. పక్కిన్యాపారుల కబంధ హస్తాలనుంచి వారిని కాపాడడం నిమిత్తం తీవ్రమయిన కృషి జరగాలి. విశ్వవిద్యాలయాల చాన్సలర్లుగా గవర్నర్లు మరింత క్రియాశీలక పాత్రను నిర్వహించాలి. విద్యార్థులతో సన్నిహిత సంబంధం పెట్టుకుని, వారికి సరయిన మార్గం చూపాలి." అని వివరించారు.

ప్రతిభతియు విద్యుచ్ఛక్తి గ్రిడ్‌లనుఏర్పాటు చేయడం గురించి ఆలోచించవలసిన సమయం వచ్చిందని ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ సూచించారు. దక్షిణాదిన ఏర్పాటయిన గ్రిడ్ చాలా బాగానిచేస్తున్నదని చెప్పుతూ జాతీయ స్థాయిలో గ్రిడ్ ఏర్పాటు అవసరమని స్పష్టం చేశారు.

ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంమాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక రంగము క్రమశిక్షణ పాటించడం అవసరమని సూచించారు. ప్రస్తుతం నెలకొనివున్న పారిశ్రామిక శాంతిపట్ల హర్షం వెల్లడిస్తూ కార్మికవర్గానికి అతికోట్ల కృషిలో తగిన స్థానం ఇవ్వడానికి వీలుగా ఆర్థిక వ్యవస్థకు తిరిగి క్రొత్తరూపం ఇవ్వవలసి వుంటుందన్నారు.

వ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్ రాం మాట్లాడుతూ ఆహార రంగంలో రాష్ట్రం అవసరాలు తీర్చడానికి కేంద్రం ప్రయత్నిస్తూనే వచ్చిందని చెప్పారు. రబి పంట ఆశాజనకరంగానే వుందని, కనుక సేకరణ లక్ష్యాలు పారితిక గలిగేటట్లుగా ఆయా ప్రభుత్వాలకు గవర్నర్లు సహకారం గలగాలని అన్నారు చక్కెర ఎగుమతి అవకాశాలు బాగానే వున్నవని తెలిపారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పి. ఎన్. హక్సర్ మాట్లాడుతూ ద్రవ్యాధారాల కొరత కారణంగా ప్రణాళికలో చేర్చబడిన క్రొత్త ప్రాజెక్టులను ప్రారంభించడం సాధ్యంగాకపోవచ్చునని సూచించారు. ప్రభుత్వం యొక్క రాబడి, ఖర్చు రెండూ పరిశీలిస్తే పెట్టుబడి ప్రాజెక్టులకు ఏమంత మిగిలేట్టు కనుపించడం లేదన్నారు. కొండ ప్రాంతాల అభివృద్ధికి తగిన శ్రద్ధ చూపడం జరుగుతుందని హామీ నిచ్చారు. ప్రణాళిక వ్యవస్థను గ్రామస్థాయి వరకు తీసుకుపోగలిగితే అసలు ముప్పందు యథార్థ పరిస్థితులకు విస్పష్టంగా ఈ వ్యవస్థ రూపొందగలదని చెప్పారు.

ప్రారంభంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ మాట్లాడుతూ గవర్నర్లు యువజన కార్య క్రమాలు పారిశుధ్యకార్యక్రమం వంటి కార్యక్రమాలలో పాల్గొనవలసి కోరారు. సమాఖ్యస్ఫూర్తి గవర్నరు బాధ్యతేగాక సమాఖ్యలో సాగాలని సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు. నిన్న నిక్కడ గవర్నర్ల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు దళానికి కీలకమయిన పాత్ర కలదని చెప్పారు. వివిధ రాష్ట్రాలలో కాన్స్టబుల్ స్థాయి సమస్యలను శ్రద్ధగా గమనించాలని కోరారు.

తెలుగు అంకెల ప్రచారావశ్యకత

మార్కాపురం, ఏప్రిల్ 5: తెలుగు అంకెలను ప్రచారంలోకి తీసుకురావాలని స్థానిక ఆర్య సమాజం అధ్యక్షుడు శ్రీ యూనా రావు సరసయ్య ప్రముఖ తెలుగు మహాకవుల కార్య వర్ధంతులకు విజ్ఞప్తి చేశారు.

దేశంలో కొన్ని క్రైస్తవ క్రైస్తవేతర హింసా కాండ సాగుతున్నట్లు విదేశ పత్రికలలో వెలువడిన వార్తలగురించి ప్రస్తావిస్తూ ఇటువంటివి మన జీవన విధానానికి అనుగుణమయినవి కావని చెప్పారు. క్రైస్తవులకన్నా మం వంటి నిష్ఠ యూలో గవర్నర్లు శ్రద్ధ వహించవలసి, దేశం నూరు ప్రతిశాతం చెడకుండా చూడవలసి కోరారు.

విదేశ యాత్రీకులకు రైలు ప్రయాణ సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: విదేశాల నుంచి వచ్చే యాత్రీకులు రాష్ట్రంలో దేశంలో ఏ ప్రాంతానికైన దూరంతో నిమిత్తంలేకుండా వెళ్లి వచ్చేందుకు వీలుగా క్రొత్త రకం టిక్కెట్టును జారీచేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది. మొదటిసారి ప్రయాణం ఆరంభించిన నాటినుంచి 21 రోజులదాకా ఈ టిక్కెట్టు పనికి వస్తుంది. ఎయిర్ కండిషన్డ్ రైలుపెట్టెలో ప్రయాణంచెయ్యడానికి నారు 200 అమెరికా డాలర్లు చెల్లించాలి. మొదటి తరగతి లేదా ఎయిర్ కండిషన్డ్ తెయిర్‌కార్ నిమిత్తం 300 అమెరికా డాలర్లు, రెండవ తరగతి రైలుపెట్టెలో ప్రయాణానికి 25 అమెరికా డాలర్లు చెల్లించాలి. ఎయిర్ కండిషన్డ్ తరగతి టిక్కెట్టు, విదేశీ ద్రవ్యం చెల్లిస్తేనే ఇస్తారు. ఇతర రకం టిక్కెట్టులు రూపాయలలో చార్జీ చెల్లించ వచ్చును. దేశంలో పిన్నోదయాత్రల అభివృద్ధికి తోడ్పాటు కల్పించేందుకు ఈ క్రొత్త సౌకర్యం కల్పించారు.

వెనుకబడ్డ కులాల జాబితాలో కొందలీలు: జలగంకు విజ్ఞప్తి

హైదరాబాదు, ఏప్రిల్ 5: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల యువజన కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ బర్లెడ్డి నరసింహులు నిన్న ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తిని కలుసుకొని కొందలి కులం వారిని వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చించి, వారికి సమానావకాశాలను కల్పించాలని కోరుతూ విజ్ఞప్తి పత్రాలను సమర్పించారు.

ముఖ్యమంత్రి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి తమ సహకారం చేయడానికి హామీ ఇచ్చారు.

జాతీయ చైనా అధ్యక్షుడుగా శ్రీ ఎన్ పదవీ స్వీకారం

తైపే, ఏప్రిల్ 6: జాతీయ చైనా ఉపాధ్యక్షుడు శ్రీ సి. కె. యెన్ నేడు అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారం చేశారు. గతరాత్రి అధ్యక్షుడు శ్రీ చాంకైషేక్ మరణించడం వల్ల ఈ అవసరం ఏర్పడింది.

శ్రీ యెన్ వయసు 70 సంవత్సరాలు. ఈయనకు రాజకీయ ఆకాంక్షలు ఏమీ లేవు. రాజ్యాంగ విహితంగా ఆయన శ్రీ చాంకైషేక్ స్థానే అధ్యక్షుడుగా అధికారంలోకి వచ్చారు.

కీర్తిశేషుని కుమారుడు శ్రీ చియాంగ్ చింగ్ కువో ప్రధానిగా కొనసాగుతారు. ప్రభుత్వాన్ని నడపడంలో ఎప్పటివలె తమ ఆధిక్యం ఈయన కొనసాగించగలరని భావించడం జరుగుతోంది.

అధ్యక్షుడు చాంకైషేక్ మరణానికి నెలరోజులు విచారదినాలుగా పాటిస్తారని కుమింగ్ టాంగ్ స్థాయీ సంఘం నేటి ఉదయం జరిపిన అత్యవసర సమావేశానంతరం జరిగిన ప్రకటన తెలియచేస్తోంది.

కీర్తిశేషుని గౌరవార్థం రేడియో, టెలివిజన్‌లో సరదాగా సంతోషాలకు సంబంధించిన కార్యక్రమాలు రద్దుచేస్తూ కుమింటాంగ్ మరో ఉత్తరువు వేసింది.

శ్రీ చాంకైషేక్ మరణానికి వారం రోజులు ముందుగా రాసిఉంచిన రాజకీయ వ్యవహార పత్రంలో తైవాన్‌లోను, ఇతరత్రా నివసిస్తున్న చైనీయులను పోరాటతో వ్యవహరించమని కోరారు. చైనాకు తిరిగి వెళ్లే తన నిర్ణయాన్ని అంటి పెట్టుకు ఉండమని ఆయన సూచించారు.

87 యేండ్ల నాయకుడు గతరాత్రి మరణించిన అనంతరం మార్చి 29 న రాసి ఉంచిన ఈ పత్రాన్ని బహిరంగపరచారు. తన మరణానంతరం కూడా ప్రజలు, ప్రభుత్వాధికారులు, సాయుధ బలాలు, జాతీయ కుమింటాంగ్ పార్టీ కార్యకర్తలు ఎప్పటి వలె నిర్విరామంగా కృషి చేయాలని అందులో ఆయన కోరారు.

కమ్యూనిజానికి వ్యతిరేకంగా, ప్రజా స్వామ్యానికి అనుకూలంగా పోరాటం కొనసాగాలన్నారు. అందరూ సమైక్యంగా ప్రభుత్వానికి పార్టీ నాయకులకు విదేయులై వ్యవహరించి చైనా ప్రధాన భూభాగాన్ని తిరిగి సాధించే కృషి కొనసాగించాలని సందేశమిచ్చారు.

చైనా ప్రధాన భూభాగాన్ని తిరిగి సాధించడం, చైనా సంస్కృతి పునరుద్ధరణ, ప్రజాస్వామ్యానికి అంటిపెట్టుకు ఉండటం అన్న మూడు సూత్రాలను ఆయన అందులో పునరుద్ఘాటించారు.

చాంకైషేక్ మరణ వార్త విని అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోర్డు తమ సంతాపం వెల్లడించారు. ఆయన మరణంతో చైనా చరిత్రలో ఒక శకం అంతమైందని ఆయన అన్నారు.

తైవాన్ ట్రాలర్ల రాకపై ప్రభుత్వవర్గాల అనుమానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5: భారత తీరజలాలలో ప్రవేశించడంకుకు మదరాసు పోర్టులో నిర్బంధింపబడిన రెండు తైవాన్ ట్రాలర్లు తమపద్ద పడవలలో ఉన్నరాడార్ పరికరాలతో సమాచారం సేకరిస్తూ ఉండవచ్చునని అభిజ్ఞవర్గాలు ఇప్పుడు భావిస్తున్నాయి.

అయితే ఈ పడవలలోని సిబ్బంది 36 మందిని ప్రశ్నిస్తున్నప్పటికీ కాదరాదికారులు ఇంకా ఏమీ బయటికి చెప్పడం లేదు

మదరాసుకు ఉత్తరంగా 10 కి.లోమీటర్ల దూరాన ఆంధ్ర ప్రదేశ్‌లోని కృష్ణపట్నం తీరానికి కొద్ది దూరంలో మార్చి 30న ఈ పడవలను భారత నౌకాదళానికి చెందిన "దర్శక్" పిటిని అడ్డగించి మదరాసుకు తీసుకు వచ్చింది తీరానికి 10, 12 కిలోమీటర్లలో తీర జలాలలో ఇవి కనిపించాయి.

ఈ విషయంపై దర్యాప్తు జరిపే వారికి అంతుపట్టని విషయం ఒకటి ఉంది. తమ తనిఖీకరణ గదిలో 150 టన్నులకుమించిన చేపలు పట్టని ఈ పడవలు తమ స్థావరం నుంచి దాదాపు 6,500 కిలో మీటర్ల దూరం రావలసిన అవసరం ఏమిటన్నదే ఆ విషయం.

బంగాళాఖాతంలో అంత మేలురకం గాని చేపలు కొల్లలుగా దొరుకుతాయని తెలిసి వచ్చినని ఆ నావలలోని వారు చెప్పే వాదం. ఆర్థికంగా అంత సమంజసంగా కనుపించడం లేదు. ఆ సిబ్బంది చైనాభాష మినహా మరేమీ మాట్లాడక పోవడంతో దర్యాప్తు చాలా మందకొడిగా నడుస్తోంది. అందువల్ల దర్యాప్తు జరిపే నౌకాదళాధికారులకు ఆ భాష తెలిసిన అధికారులు తోడ్పడుతున్నారు.

ఇందులో మరో విషయం కూడా ఉంది. వీరు విశాఖపట్నం నౌకా స్థావరాన్ని సమీపించి ఉండకపోవచ్చు. అలా చేసిఉంటే వారిని అక్కడే అటకాయించి ఉండేవారు. అయితే వీరు విశాఖపట్నం వెళ్తూ ఉండగా ఐ. ఎన్. ఎస్. దర్శక వారిని అటకాయించి ఉండవచ్చు అని అనుకోడంలో కూడా తప్పులేదు.

మదతీరజలాలలోకి ఇలాంటి విదేశీనావలు ప్రవేశించడం ఇదే ప్రథమం. అయితే మన తీరానికి దూరంగా వున్న అండమాన్, నికోబార్ వంటి దీవుల సమీపాన ఇలాంటి ట్రాలర్లుఅనేకసార్లు కనిపించాయి వాటినిఅటకాయించి సోదాచేసి పంపడం, వాటిసరంగులను అరెస్టు చేయడంకూడా జరిగింది.

నిరుడు పడమటి తీరానికి దూరంగా రెండుసార్లు విదేశీ ట్రాలర్లు కనిపించాయి. అయితే అవి తీర జలాలకు దూరంగానే ఉన్నాయి.

ఉక్కు ఉత్పత్తి పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: దేశంలోని అయిదు ఉక్కు కర్మాగారాలలో 1974—75 సంవత్సరంలో ఉక్కు ఉత్పత్తి ఇంతకు ముందు ఎప్పటికంటె ఎక్కువగా పెరిగింది. గత ఏడాదికంటే ఈ సంవత్సరంలో అదనంగా 5 లక్షల 40వేల టన్నుల ఉక్కు ఉత్పత్తి అయింది. 1973—74లో 43 లక్షల 30వేల టన్నుల ఉక్కు మాత్రమే ఉత్పత్తి, కాగా 1974—75లో ఈ ఉత్పత్తిని 48 లక్షల 90 వేల టన్నులకు పెరిగింది. ఈ పెరుగుదల 12. 4 శాతానికి సమానం. దేశంలో మొత్తం మీద పారిశ్రామికోత్పత్తి పెరుగుదల ఈ సమీక్షా కాలంలో 3 నుంచి 3. 5 శాతం మాత్రమే ఉండగా విడిగా ఉక్కు ఉత్పత్తి పెరుగుదల 12. 4 శాతంవరకు ఉండడం గమనార్హమైన అంశం.

కెయిరో, ఏప్రిల్ 6: జనీవాలో అరబ్ లీగ్ శాంతి సమావేశాన్ని జరపాలన్న తీర్మానాన్ని రద్దు చేయడం బంపరచింది.

నలగొండ జిల్లాలో ఆముదపు పంట పరిశ్రమల పథకం

హైదరాబాదు, ఏప్రిల్ 6: ఆముదపు పంటకు సంబంధించిన ఒక విస్తృత "వ్యవసాయ పరిశ్రమల" పథకం (కాంపెక్స్) దేశంలోనే తొలి సారిగా మదరాస్ రాష్ట్రంలోని నలగొండ జిల్లాలో వచ్చే 18మాసాలోగా రు.444 లక్షలఖర్చుతో అమలు కాబోతున్నది.

దీనివలన 5 వేల కౌలు కుటుంబాలకు లాభం కలుగుతుంది. తొలి ఏడాది నుంచి రు. 13 కోట్ల 18 లక్షల విలువగల ఆముదపు విత్తనాలు వాడకం అవుతాయి. నలగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఆముదపు పంట 5 లక్షల ఎకరాలలో పండించబడుతుందని ఈ పథకం ముఖ్య సోత్రాధికారులు శ్రీ ఎం. రామకోటిరెడ్డి తెలియజేశారు. ఆ ప్రాంతంలో ఆముదపు చెట్టు పెంచే రైతులు మరియు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ—పరిశ్రమల సంస్థ ఈ ప్రాజెక్టులో సహకరించుకుంటారు. విదేశాలనుంచి సహకారానికి వస్తున్న ప్రతిపాదనలు పరిశీలనలో కలవని శ్రీ రామణారెడ్డి వెల్లడించారు.

ఆముదపు పంట ఉత్పత్తిని ఆ ప్రాంతంలోనే పరిశ్రమలకు వాడకంతో ముడిపెట్టడానికి ఈ "పథకం" ద్వారా ఏర్పాట్లు జరుగుతాయని, ప్రాజెక్టు ప్రమోటర్లుగా కౌలుదారు చేర్చుకోవడం ప్రారంభమయిందని ఆయన వివరించారు.

సుమారు 2 వేలమందికిఈ "కాంపెక్స్" ద్వారా ఉపాధి కలుగుతుంది. కార్మికులకు సెలీనా చెరింపుల క్రింద రు. 5 నుంచి 6 కోట్లు వరకు వ్యయమవుతుంది.

అవసరకాల ఆముదపు సూనెలు ఉత్పత్తి కావడం ఈ ప్రాజెక్టు విశేషం. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, జపాన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్ సంస్థలుదేశాలు ఈ ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయి. కొన్నికోట్ల రూపాయల విదేశీ ద్రవ్యార్జన జరుగుతుందని శ్రీ రెడ్డి చెప్పారు.

దామాషా ప్రాతినిధ్యం: ఎన్నికల సంస్కరణలపై సిపిఐ పత్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి ఎన్నికల సంస్కరణకు సంబంధించిన ఒక సమగ్ర పత్రాన్ని ఆమోదించింది.

వోటింగు వయస్సును తగ్గించటం, దామాషా ప్రాతినిధ్యానికి సంబంధించి లిస్టు పద్ధతిని ప్రవేశపెట్టటం, ఎన్నికల కమిషన్ పునర్వ్యవస్థీకరణం, ఎన్నికల అభ్యర్థిని ఉపసంహరించటం మున్నగునవి ఈ పత్రంలోని ప్రధానాంశాలు.

రాజకీయ పక్షాలకు కంపెనీలు యిచ్చే విరాళాలపై ఆంక్ష విధించాలని, పార్టీ ఫీజులుంచేవారి ప్రజా ప్రతినిధ్యాన్ని తొలగించాలనీ, ఎన్నికల ఖర్చులో రాష్ట్రాలు కూడ కొంత వాటా భరించాలనీ, మంత్రిమండలి సంఖ్యను పరిమితం చేయాలనీ, సభ్యుల్ని, దొంగఓట్లదారుల, ఇతర జారీయ శక్తుల ప్రజాప్రతి నిధులుగా ఎన్నిక కావటానికి లేకుండా ప్రజాప్రతినిధ్యచట్టాన్ని సవరించాలనీ సి. పి. ఐ. ఈ పత్రంలో కోరింది.

ఎన్నికల సంస్కరణపై పార్టీ ఆమోదించిన పత్రాన్ని శ్రీ భూపేష్‌గుప్తా పత్రికల వారికి విడుదల చేశారు.

పెద్దాల్డ కులాలకూ, తెగలకూ సంబంధించిన అభ్యర్థులకు తగు ప్రాతినిధ్యం యిచ్చే విధంగా దామాషా ప్రాతినిధ్యం, లిస్టు పద్ధతి ప్రవేశ పెట్టాలనీ, స్త్రీలకు 15 శాతం స్థానాలు రిజర్వు చేయాలనీ, సి. పి. ఐ. ఈ పత్రంలో కోరింది. ఈ పద్ధతిక్రింద ఒకరు తనకు సరిగా ఒకపార్టీ అభ్యర్థుల జాబితాకు వోటుచేయవలసి వుంటుంది. అభ్యర్థుల జాబితాలోపార్టీ సూచించిన ప్రాధాన్యతను కూడ అంగీకరించవలసి వుంటుంది.

పార్లమెంటులో మూడింట రెండువంతుల మెజారిటీతో నిఫార్సుచేయబడిన ముగ్గురు సభ్యులతో రాష్ట్రపతి ఎన్నికల కమిషన్‌ను నియమించాలని సి. పి. ఐ. కోరింది.

వోటర్ల జాబితా సవరించబడిన తరువాత ప్రతిమాసం నెలకు కొత్త పేర్లుచేర్చాలనీ, నియోజకవర్గంలో లేనివారి పేర్లుతొలగించాలనీ నియోజక వర్గం పునర్విభజన పనిని తనికీ చేయటానికి దేశ స్థాయిలో ఒక సంప్రతింపుల సంఘాన్ని నియమించాలనీ, ఈ సంఘంలో, గర్తించబడిన రాజకీయ పార్టీల ప్రతినిధులు వుండాలనీ సి. పి. ఐ. ఈ పత్రంలో పేర్కొన్నది.

మంత్రివర్గం మెజారిటీ శాసనసభలోనే నిర్ణయం కావాలనీ, గవర్నర్లకు నిరంకుశాధికారాలు యివ్వరాదనీ సి. పి. ఐ. కోరింది.

హైదరాబాదు, ఏప్రిల్ 6: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిమండలి (రాజమండ్రి విభాగం) సివిల్ విభాగానికి చెందిన ఇంజనీర్లు ఏలూరులోని హోటల్ "మహాజన్ బోర్డింగ్ అండ్ లాడ్జింగ్" ఆవరణలో విద్యుచ్ఛక్తి దొంగిలించబడుతున్నట్లు కని పెట్టారని విద్యుచ్ఛక్తిమండలి ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎస్. విఠలేశ్వరరావు తెలియజేస్తున్నారు. హోటల్‌కు రు. 27,000లు జరిమానా విధించబడింది. విద్యుత్ సరఫరా నిలిపివేయబడింది.

నల్గొండ జిల్లాలో ఆముదపు పంట పరిశ్రమల పథకం

కొత్తగూడెం గ్రామం వద్ద జరిగింది. ఆమె 60 ఏండ్ల రజక స్త్రీ. మూడవ హత్య కెర్లెళ్లి గ్రామంవద్ద జరిగింది. ఆమెలిక హరిజనకులానికి చెందినది. వయస్సు 14 ఏండ్లు.

అతను ఇటీవల సమాచారం బట్టి చోరీ వస్తువులు చాలా దొరికాయి. దర్యాప్తులు సాగుతున్నాయి. (ఎ. ఎస్.ఎస్)

వికారాబాద్ తాలూకాను గడగడలాడించిన హంతకుడు!

హైదరాబాద్, ఏప్రిల్ 6: వికారాబాద్ తాలూకా, ఆ పరిసర గ్రామాల ప్రజలు ఇటీవల ఒక హంతకుని, దోపిడీ దొంగను గురించి విని స్థేర్యంగా తిరగడానికి భయపడ్డారు. అడవాళ్లు సగం పయాణం రావడానికి కూడా హడలిపోయారు.

అతను పొలాలలో పనిచేసే స్త్రీలను ముందుగా చూసి నిర్ణయించు కుంటాడనీ, అతనివద్ద గొడ్డలి వుంటుందనీ, దాని కర్రను తన చేత్తో పట్టుకుని, ఇనుప గొడ్డలి తన జేబులోదాచుతాడనీ, వెనుకనుంచి హఠాత్తుగా తలపైన, మెడపైన వేగంగా హాదుతాడనీ, అలా వాళ్లను చంపాక వెండి, బంగారు ఆభరణాల దోచుకుని పారిపోతాడనీ, అమ్మకుంటాడనీ కథ వ్యాపించింది.

హైదరాబాదు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. పెద్దారెడ్డి ఆదేశాలు మేరకు వికారాబాదు పోలీసులు దర్యాప్తులు జరిపారు. చివరకు వికారాబాద్ డి.సై.ఎస్.పి. శ్రీ ఎస్. మన్మథ రామాపూరు గ్రామానికి చెందిన జీరాలి శాయన్న కోడుకు వెంకయ్యను పరామర్శ చేశారు. అతను ముగ్గురు స్త్రీలను చంపినట్లు నమ్మకమన్నాడు. మొదటి హత్య గొట్టిముక్కలవద్ద జరిగింది. రెండవ హత్య

దామాషా ప్రాతినిధ్యం: ఎన్నికల సంస్కరణలపై సిపిఐ పత్రం

రాజకీయ పక్షాలకు కంపెనీలు యిచ్చే విరాళాలపై ఆంక్ష విధించాలనీ, పార్టీ ఫీజులుంచేవారి ప్రజా ప్రతినిధ్యాన్ని తొలగించాలనీ, ఎన్నికల ఖర్చులో రాష్ట్రాలు కూడ కొంత వాటా భరించాలనీ, మంత్రిమండలి సంఖ్యను పరిమితం చేయాలనీ, సభ్యుల్ని, దొంగఓట్లదారుల, ఇతర జారీయ శక్తుల ప్రజాప్రతి నిధులుగా ఎన్నిక కావటానికి లేకుండా ప్రజాప్రతినిధ్యచట్టాన్ని సవరించాలనీ సి. పి.

విజయవాడలో
శ్రీ వెంకటేశ్వర (ఎ.సి.) లో
ఈ చిత్రంతో పాటు 1974 స్టార్‌నైట్ పిలిం
కలర్ రీల్సు చూపబడును.

రాష్ట్రంలో కాగితపు ఉత్పత్తి మెరుగుపడే అవకాశం

(ఆంధ్రజ్యోతి విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 6: రాష్ట్రంలో కాగితం ఉత్పత్తి త్వరలో సంతృప్తికరమైన స్థాయిని చేరగలదని, పరిశ్రమలమంత్రి శ్రీ పి. జనారెడ్డి ఆశాభావం వెలిబుచ్చారు.

కాగిత పరిశ్రమ సంఘాల సమాఖ్య 16వ జాతీయ మహాసభకు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేస్తూ, రాజమండ్రి పేపర్ మిల్లు నిస్తరణకు, భద్రాచలంలో పేపర్ మిల్లు స్థాపనకు తైపెన్సులు వచ్చాయని, ఆదోని మిల్లు నిర్మాణం ప్రారంభమైందని మూడు చిన్నతరహా పేపర్ మిల్లులు కూడా ఏర్పడుతున్నందున్న పరిస్థితి మరింత మెరుగు పడగలదని శ్రీ జనారెడ్డి అన్నారు. చిన్నతరహా పేపరు మిల్లులు చాలా యోగ్యజనకరం కాగలవని ఆయన అన్నారు.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సురపరినుఖర్జీ మహాసభకు అధ్యక్షత వహించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ అరుణకుమార్ త్రివేది స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ జనారెడ్డి తమ ప్రసంగం కొనసాగిస్తూ, పేపర్ ఉత్పత్తిదారులు, సంపీడిదారులు చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో వ్యవహరించి, సమాజావసరాలను తీర్చాలని ఉద్బోధించారు. ఈ సందర్భంలో ప్రసరించిన సావనీర్‌ను ఆయన ఆవిష్కరించారు. సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ ముఖర్జీ చేసిన సేవకు, ప్రశంసగా సమాఖ్య ఈ ఫలకం శ్రీ జనారెడ్డి శ్రీ ముఖర్జీకి స్వర్ణపతకం బహూకరించారు.

ఆనేక దపాల అమ్మకం పన్ను మినహాయింపు చేయడం సమంజసంకాదని శ్రీ జనారెడ్డి అంగీకరిస్తూ, ఆ పద్ధతిని తొలగించే విషయం మంత్రిమండల సహచరులతో సంప్రతించి, నిర్ణయించగలమని హామీ ఇచ్చారు.

రెవిన్యూమంత్రి శ్రీ పి. నరసారెడ్డి మాట్లాడుతూ స్వారంత్ర్యం వచ్చాక కాగితం ఉత్పత్తి 8 రెట్లు పెరిగినప్పటికీ, బజార్‌లో కాగితం కొరత నిత్యకృత్యంగా వుందని అన్నారు. విద్యార్థులకు, ఎస్సెస్సెల్సీ పుస్తకాలు లభించడం లేదని ఆయన అన్నారు.

చేనేతశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు మాట్లాడుతూ పేపర్ మిల్లులలో అక్రమాలు, అన్యాయాలు జరిగితేనే ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని చెప్పారు. కాగితం పారిశ్రామికవేత్తలుతమ బంధువులనే డీలర్లుగా నియమిస్తున్నారని, ఈ పరిశ్రమ కొద్దిమంది గుత్త వ్యాపారుల చేతుల్లో వుందని, వీటన్నిటి వల్లా నిమయదారులు యిబ్బందులకు గురి అవుతున్నారని శ్రీ కేశవులు పేర్కొన్నారు.

తొలుత ప్రముఖుల నుండి వచ్చిన సందేశాలను కార్యదర్శి శ్రీ బి. నరసింహారావు చదివారు.

రిటైరైన అధికారికి సిబ్బంది వీడ్కోలు

రాజంపేట, ఏప్రిల్ 5: విస్తరణాధికారి (పంచాయతీలు) శ్రీ ఎస్. సుబ్బారాయుడి పదవీ విరమణ సందర్భంలో నూర్పి 31 న రాజంపేట పంచాయతీ సమితి సిబ్బంది ఆయనకు ఘనంగా వీడ్కోలిచ్చారు. ఈ సభకు సమాజ వికాసాధికారి శ్రీ కె. శేషగిరిరావు అధ్యక్షత వహించారు.

పంచాయతీరాజ్ శాఖలో శ్రీ ఎస్. సుబ్బారాయుడు చేసిన అమూల్యమైన సేవలను శ్లాఘిస్తూ, సమితి ఉపాధ్యక్షుడు శ్రీ పి. లక్ష్మయ్యనాయుడు, అడ్వకేటు శ్రీ కె. రామరాజు, మేనేజరు శ్రీ ఎం. నారాయణ చెట్టి అభివృద్ధి సహాయకుడు శ్రీ బి. సుబ్బన్న, విస్తరణాధికారి (విద్య) శ్రీ ఎస్. మహమూద్, శ్రీ ఎస్. మారయ్య, శ్రీ ఎస్. షణ్ముగ్రీస్, శ్రీ వో. నారాయణ రెడ్డి ప్రసంగించారు.

సిబ్బంది శ్రీ సుబ్బారాయుడిని పుష్పమాలాలంకృతుని చేసి దుశ్శాలువను సమర్పించింది.

బ్లాకు పౌరసంబంధ సహాయాధికారి శ్రీ పి. ఎల్లారెడ్డి, బి. ఏ. వందన సమర్పణ కావించారు.

శ్రీ సుబ్బారాయుడిని బ్యాండు మేళంతో పూరేగించి ఆయన ఇంటికి తీసుకు వెళ్లారు. ఆయన గౌరవార్థం విందు ఏర్పాటు చేయబడింది.

జగ్జీవన రామ్‌కు పుట్టిన రోజు అభినందనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్జీవనరామ్ 68 వ జన్మదినోత్సవ సందర్భంగా విన్న పలువురు ఆయనకు పూలమాలలు, పుష్పగుచ్ఛాలు సమర్పించి అభినందనలు తెలియచేశారు.

ఆయనకు శుభాభినందనలు తెలిపేందుకు పలువురు వారి ఇంటికివెళ్లి అక్కడ ఈ సందర్భంగా ఇంటిముందు ఫొటోయూనిక్రింద ఏర్పాటైన హోమంలో పాల్గొన్నారు. ఆయనను ఇలా వెళ్లి కలుసుకున్నవారిలో మంత్రులు, పార్లమెంటు సభ్యులు, సంఘ సేవకులు, రాజకీయ కార్యకర్తలు, పత్రికా రచయితలు అధికారులు ఉన్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రత్యేకంగా ఒక పుష్పగుచ్ఛాన్ని పంపించారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ పంపిన ఒక లేఖలో శ్రీ రామ్ దీర్ఘకాలం జీవించి, దేశసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

పలువురు ముఖ్యమంత్రులు, తదితరులు ఆయనకు దీర్ఘ ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ సందేశాలు పంపించారు.

ఇక్కడ జరిగే గుర్తర్హ సమావేశంలో పాల్గొంటున్న గవర్నర్లు చాలామంది శ్రీ రామ్‌ను స్వయంగావెళ్లి కలుసుకున్నారు.

కరీంనగర్‌కు ఉద్యోగుల ప్రభుత్వ భీమాపథకం

హైదరాబాద్, ఏప్రిల్ 6: ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకాన్ని రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాలోని అంతర్గాం, బసంత్‌నగర్ ప్రాంతాలలో 1975 మార్చి 30వ తేదీ నుంచి విస్తరించే చెయ్యడం జరిగింది. ఈ రెండు కేంద్రాలలోనూ ఈ పథకం క్రింద భీమా చేసిన సుమారు రెండువేల మంది ఉద్యోగులకు వైద్య సదుపాయం కల్పించడానికి వారికి ఒకటిచొప్పున ఆరోగ్య ఆలయాలు ఏర్పాటు చేశారు. ఈ ఉద్యోగులలో జబ్బు పడిన వారికి ధనసహాయం చేయడానికి, ఇతర సౌకర్యాలు కలించడానికిగాను సిర్పూర్—కాగజనగర్‌లో ఇప్పటికే ఒక కార్యాలయం ఏర్పాటు అయింది. వరంగల్, విశాఖపట్టణం, విజయవాడ, హైదరాబాద్, సికింద్రాబాద్, సిర్పూర్—కాగజనగర్, ఆదోనిలలో క్రొత్తగా మరికొన్ని కర్మాగారాలకూ, వ్యాపార సంస్థలకూ కూడా ఈ పథకం విస్తరించవచ్చుగా వల్ల, పూర్వం కంటె ఎక్కువమంది ఉద్యోగులకు వైద్యాది సదుపాయాలు కల్పించడానికి వీలుకలిగింది.

దాదా అంటే దీక్షిత్‌కు అభ్యంతరం

బొంబాయి, ఏప్రిల్ 6: కేంద్ర నౌకాయాన రవాణాశాఖమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ని ఎవరైనా 'దాదా' అని పిలిస్తే, ఆయనకు భారీ అభ్యంతరం ఉంటుందిట! అయితే దాదాసాహెబ్, దాదాజీ అంటే ఏమీ అభ్యంతరం వుండదుట.

ఈ సంగతి ఆయనే చెప్పారు.

ఒక బహిరంగసభలో మాట్లాడుతూ 'దాదా' అనే మాట సాధారణంగా పెద్దవారిని పిలిచేప్పుడు ఉపయోగించే పదమే అయినప్పటికీ, అది అంత మంచిమాట కాదని, అవమానీయమైనదని పిలిచేటప్పుడు ఆ మాట వాడకాన్ని అంటుకే తమకు ఆ విధంగా పిలిస్తే, కష్టం వుండదని ఆయన అన్నారు.

ఆ మాట అనగానే ఆ సభకు అధ్యక్షత వహిస్తున్నది. మహారాష్ట్ర జాతి విద్యుత్‌మంత్రి పవార్ 'దాదా' పాటిల్ లేచి నిలబడి శ్రీ దీక్షిత్‌కు గుర్తుకు వచ్చింది. ఆ వెంటనే ఆయన తనని తాను సరిదిద్దుకుంటూ శ్రీ వసంత దాదా పాటిల్ తమ నాయకత్వం మూలంగా ఆ బిరుదును సంపాదించుకున్నారని అన్నారు. ఆయన ఈ మాట అనగానే శ్రోతలు హర్షధ్వానాలు చేశారు.

సిమ్లాలో భూకంపనలు

సిమ్లా, ఏప్రిల్ 6: సిమ్లాలోని లియోపూహు ప్రాంతాలలో నిన్న రెండుసార్లు స్వల్పంగా భూమి కంపించినట. నేడు యిక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలియవచ్చింది. హిమాచల్ ప్రదేశ్‌లోని యీ ప్రదేశాలు యిటీవల సంభవించిన భూకంపానికి గురిలవుతున్నాయి.

విజయవంతమైన
10 వ రోజు
నేడు 4 ఆటలు
విజయవాడ నవరంగ్ A-U
వైజాగ్ శ్రీలీలామహల్
గుంటూరు శ్రీలీలామహల్
రజనిగంధ

1974 FILMFARE AWARDS

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్తప్రయోగం, అంగస్తంభన, అవసరకాలందు స్ఖలత్వము, శుక్రదుష్టము, పురుషత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు పోగొట్టుద్వారా భాగ్యవైద్యం చేయబడును. వరీబీజం(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా. రండి.
డా. దేవర, పోస్ట్:551, మార్కాపురిగుడివడ్డ, తెనాలి (బాంధ:9—డి. జిబీ. స్ట్రీట్, మద్రాస్—17.

'ఏమండోయ్...శ్రీవారూ! ఇవాళ అయినా మీరు త్వరగా రండి! 'రపూచక్కర్' సినిమా వచ్చి 3 వారాలు దాటింది! మనవీధిలో అంతా 2 సార్లు చూశారు! నాకు చాలా సిగ్గుగా వుంది! మీరు రాక పోతే...నేనుఒక్కదాన్నే వెళ్లిపోతా!!'

అతి త్వరలో...! రాజేష్‌ఖన్నా-ముంతాజ్ గా...
ఖోస్లా కంబైన్స్ సమర్పించు
ప్రేమకహాని
ఈస్మన్ కలర్

మరియు
వినోద్‌ఖన్నా
శశికపూర్
దర్శకత్వం: రాజ్‌ఖోస్లా
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
శ్రీవిజయలక్ష్మీ రిలీజ్
ఫైనల్ మొహబూబ్ ఎంటర్‌ప్రైజెస్ (అనంతపూర్)

విజయవాడ ... రామాటాకీస్‌లో

నేడే విడుదల!
బంగారు నంది బహుమతి అందుకున్న చిత్రం!
ఎమ్. బాలయ్య సమర్పించు అమృతాభిలింక్స్
చెల్లెలి కాపురం
కథ: కె. విశ్వనాథ్
దర్శకులు: బి. కృష్ణస్వామి - వి. మూర్తినారాయణ
సంగీతం: కె. వి. మహదేవన్

అన్ని పంఖాలకన్నా ఉషా పంఖాలు ఎక్కువగా అమ్ముడవుతున్నా-

ఒక కొత్త లేబిల్ ఫ్యాన్‌ని ఎందుకు ప్రవేశపెడ్తున్నారు? మొత్తం ఉషాతరగతి పంఖాలకి ఒక కొత్త రూపాన్ని ఎందుకు ఇస్తున్నారు?



డిజైనర్లలో కొత్తదనం ఇవ్వడంవల్ల—మొత్తం ఉషాతరగతి పంఖాలకి ఒక కొత్త రూపాన్ని ఇవ్వడానికి మార్పులు ప్రవేశపెట్టారు.
నిరంతర పరిశోధన—తక్కువ విద్యుచ్ఛక్తి అర్పుతో, ఎక్కువ గాలి ఇచ్చేట్టుగా వీటిని అభివృద్ధి పరిచారు.
ఉషా కొరొనెట్, కాంటినెంటల్, సెనేటర్‌లనూ, మీరు ఇంతకు ముందే యిష్టపడిన డిప్లొమాట్, టిలక్స్, మల్టిపర్పస్‌లనూ గమనించండి. వీటిలోని ఉత్తమ వాణ్యత, ఆకర్షణీయమైన పొగనుల పరిపూర్ణ కలయిక ఇతర పంఖాలలో గమనించడం కష్టం.

నిరుడు 7,00,000 పైగా పంఖాలు అమ్ముడయ్యాయి.

తెలివైన కొనుక్కోండి—దాన్ని మించిన పంఖా లేదు.

ఇప్పుడు! సకల కుటుంబానికీ గొప్ప స్నానం సబ్బు
సరల్

గరిష్ఠ చిల్లర ధర రూ. 1.05
అంత తక్కువ ధరకు ఎంత నాణ్యమైన సబ్బు? అవును! హిందుస్థాన్ లీవర్ వారి అనేక సంవత్సరాల పరిజ్ఞానం, అనుభవం ఫలితమే సరల్ సబ్బు.
ఆ మృదువైన, పుష్కలమైన నురుగు, భిన్నమైన ఆ కొత్త సువాసన సరల్ గొప్ప స్నానం సబ్బు అని ఋజువు చేస్తాయి.
సకల ప్రజలకు: ధరా సామాన్యం, స్నానమా అమూల్యం
లింటాస్-SARAL-I-140 TL

21 వ అఖిలభారత చేనేత వారోత్సవములు
కోప్‌ఫాబ్రిక్స్
చేనేత వస్త్ర ప్రదర్శనము
విజయవాడ, గాంధీనగరం జింఖానాక్లబ్ ఆవరణలో
తేది 6-4-75 నుండి తేది 17-4-75 వరకు
రూపాయికి 10+10 (20) పైసలు స్పెషల్ రిబేటు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జవుళి, చేనేత శాఖామాత్యులు గౌ॥ శ్రీ కె. వి. కేశవులుగారిచే
తేది 6-4-75 సాయంత్రం 6-00 గంటలకు ప్రారంభించబడుచున్నది.
6-30 గంటలకు బహిరంగసభ
సభాధ్యక్షులు: శ్రీ పగడాల కోటయ్యగారు, ఎం.ఎల్.సి., ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి
స్వాగతోపన్యాసము: శ్రీ తిరువీధుల రామకృష్ణయ్యగారు, ఆంధ్ర చేనేత సహకార సంఘము ఛైర్మన్
ఉపన్యాసము: శ్రీ గంజి పున్నయ్యగారు, బి.ఏ., సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రారు (రిటైర్డు)
వందన సమర్పణ: శ్రీ పి. వి. రామమూర్తిగారు, బి.ఏ., సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రారు / వర్సన్ ఇన్‌ఛార్జి, ఆంధ్రచేనేత సహకార సంఘము
సభానంతరం రాత్రి 7-30 గంటలకు శ్రీ శాయిబాబా నాట్యమండలి, విజయవాడ వారిచే "కురుక్షేత్రం" నాటకము
ఆంధ్రప్రదేశ్ అంతటా మరియు ఇతర పెద్ద పట్టణాల్లో గల మా 195 విక్రయశాలల్లో 'కోప్‌ఫాబ్రిక్స్' 10%+10% (20%) స్పెషల్ రిబేటుతో తేది 6-4-75 నుండి 13-4-75 వరకు (12 వ తేదీ మినహా) విక్రయించబడును.
ఈ సదవకాశాన్ని వినియోగించుకొని చేనేత వస్త్రాలు విరివిగా కొని లాభించండి.
చేనేత పరిశ్రమను ప్రోత్సహించండి.
జి. సూర్యం, ఎమ్.కాం., బి.ఎల్., బిజినెస్ మేనేజర్.
ఆంధ్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్, విజయవాడ-3